శ్రీ

శతకస్తబకము.

గ్రంథకర్త:
భువనగిరి విజయరామయ్య బి. యే.,
లోకల్ ఆడిటాఫీసు, గుంటూరు.

మొదటి కూర్పు
1000 ప్రతులు.

STATE ... LIBRARY

కర్తృస్వామ్యసంకలితము.

1936

వెల 0-4-0.

భువనగిరి విజయరామయ్య, బి. ఏ.,

గ్రంథకర్త

శ్రీ వేంకటేశ్వర ప్రభవేనమః.

శతకస్తబకము.

శ్రీమద్వేంకటేశ్వరప్రభుశతకము.

శ్రీలన్ రాజిలు సర్వజీవముల నిర్జీవంబుల న్నిండి శ్రే
యోలాభంబులఁగూర్చు శక్తిమయనిత్యోత్సాహివౌనిన్ను నే
లా? లాఁతుల్వలె చీఁటి దీవఁగలరున్ శ్లాఘింప నానందది
వ్యాలేఖ్యప్రభనోలలాడుదము దేవా! వేంకటేశప్రభూ!

శా॥ శ్రీవాణీగిరిజాస్వరూపభువనక్షేమక్రియావృత్తి త
ద్భావోల్లాససుఖానుపాలకమనోవాఃకాయకర్మాళి ని
త్యావాసంబునొనర్పఁ జిత్రతరవాహ్యాళిన్ జగాపోల్చు దే
వా! వాఃకాయమనఃప్రబోధమిడరావా? వేంకటేశప్రభూ!॥ 2

శా॥ శ్రీనారాయణ! వాసుదేవ! కరుణాసింధూ! హృషీకేశ! శం
భూ! నిత్యోత్సవసంవిధానజనతాంహోధ్వాంతచండార్క! ని
త్యానిత్యాదివిభేదశూన్య! గుణమాన్యా! కేశవా! శ్రీనృసిం
హా! నిర్వాణపదా! నతోస్మి; శివరామా! వేంకటేశప్రభూ!॥ 3

మ॥ భువిజన్మించినతోనె నీదయినదాపున్వీడి నానాఁటి కీ
తెవులుంగొంటుమరాశలందవిలి యెంతేదవ్వుచన్నాఁడ; నా
కెవరయ్యా? నినుఁగ్రమ్మఱన్ దఱియు సాహిత్యంబుఁ జేకూర్పు నో
శివనారాయణ! నీవుదక్క ఋజుభాషీ! వేంకటేశప్రభూ!॥ 4

మ॥ కరిహస్తక్రియ కొండయీఁగవలెఁ దోల్కాడైనసౌదామనీ
త్వరతో నిల్కడలేక సంతతసమస్తవ్యాపకత్వంబుతోఁ
దిరుగున్ జిత్తమనన్యమై వెలయువృత్తి న్నిన్ను సేవించు సం
బర మేలాగులభించునాకు శివరామా! వేంకటేశప్రభూ!॥ 5

మ॥ అతిసంచారిణియైనచిత్తమున కేకాగ్రత్వము న్గూర్చునా
యతనం బేటి కనంతరూపివగునీయం దెప్పుడున్ ద్రిప్ప స
మ్మతమౌచుండఁగఁ గైత యానపదమై మాధ్యస్థమున్గూర్ప భా
వతరంగంబు లనంతవైఖరులవీవన్ వేంకటేశప్రభూ!॥ 6

మ॥ వివశత్వంబున నిద్రవోవు నెడ మావీర్యంబు మాప్రజ్ఞ గా
వవుగా? మమ్ము నిరాపదన్ నిలుపఁ బ్రాపైసాఁకు నీప్రేమగా
కెవరయ్యా? పొడసూపి మావలన తండ్రీ! యన్నసంబోధనన్
శివనారాయణ! పొందఁగాఁదగదొకో శ్రీవేంకటేశప్రభూ!॥ 7

శా॥ ఏలోకంబుల జన్మముల్జరిగెనో యింకెందుఁగానున్నవో
యీలో జన్మమె లేనినీపదము మాకీరానిచో నీకళా
లీలాలాపన నిత్యమైవెలయు కేళి న్మమ్ము నాడించి హం
సా! లోలోపలఁ జేర్చుకొమ్ము శివరామా! వేంకటేశప్రభూ!॥ 8

శా॥ మాబండాలమెఱుంగవే? వ్యసనహింసాసమ్యగాకృష్ట మ
య్యా! బాబూ! బతిమాలుకొందుము తదీయంబున్ పహాగొట్టి మా
మాబత్తెంబును ధర్మమార్గమునసంపాదించి వేవేగ మ
మ్మాబాధన్ దొలఁగించి కైకొనఁగరమ్మా! వేంకటేశప్రభూ!॥ 9

మ॥ తపుల్ సోకిననైన గ్రుడ్డి తనయం తన్నేరఁ డాచుట్టుప
ట్టువిరాజిల్లుసమస్తమట్టులనె చుట్టున్ లో నవిచ్ఛిన్నబాం
ధవదాక్షిణ్యతమించునిన్నుఁ దెలియన్ రానీదు మాధ్యం బహో!
శివనారాయణ! మేలుకొల్పఁగదవే! శ్రీవేంకటేశప్రభూ!॥ 10

శా॥ స్వామీ! నీనుతి నూహ లేటికొకచోఁ బ్రాప్తించవో యయ్య నా
నామాధుర్యములొల్కుకల్పన లనంతశ్రేణులై పర్వని
మ్మా! మాయీకృతిలో క్షణక్షణవినూత్నాలంకృతు ల్దివ్యశం
పామాలావళులై చెలంగ శివరామా! వేంకటేశప్రభూ!॥ 11

మ॥ నను వీఁడెన్నటికైన నెన్నుకొననైన న్వీందునోయంచుఁ బ
జ్జనె నీవుండఁగ నంతకంతకుఁ బ్రపంచప్రాప్తబుద్ధీంద్రియుం
డను మిథ్యాసుఖజాగరూకుఁడగుచుండున్జీవి హా! హేతువుం
డిన నద్దానిని మందలింపఁగదె తండ్రీ! వేంకటేశప్రభూ!॥ 12

మ॥ ఎవరేరీతిఁదలంచినఁ గొలువని మ్మేకాలము న్వారి కు
త్సవముల్గూర్చనె చూచుచుండెదవు వాత్సల్యంబునిండారని
న్నవుఁగాదంచనువారిమౌఢ్యమున కౌరా! మేరయుంగల్గునే?
శివనారాయణ! భూతపంచకనివాసీ! వేంకటేశప్రభూ! ॥ 13

శా॥ నీవేనేనని నేనెనీవనుచు నేనేచెప్పుకున్నంత నా
నావిశ్వోత్తరమైననీప్రతిభ యీనామాయచేఁ గప్పునే?
దావాగ్నిన్విడురవ్వ లాఅవెయొకింతల్; మాకు నిశక్తి నీ
యావేశంబునఁగాకయున్నె? శివరామా! వేంకటేశప్రభూ! ॥ 14

మ॥ వదలన్రానిభవత్పదార్చనము దేవా! మానఁగాఁజాల నే
యదనం దేమఱు టొప్పునో యెఱిఁగి చాయంబోలె వర్తించునీ
వె దయ న్నాకుఁ బ్రబోధ మీవలయు నో విశ్వేశ! కాలప్రభ
దదశావర్జితసత్పదా! ప్రణవనాదా! వేంకటేశప్రభూ! ॥ 15

మ॥ ఎవియో యెన్నియొ పాపపుణ్యముల నాయీజన్మ నేఁజేసియుం
టి విచారింపఁగ జ్ఞప్తిచాల దిఁకవానింగూర్చివాదేల? త్వ
త్సవిధంబాత్మకుఁగల్గ నన్నిటఁ బవిత్రంబౌటకున్లోటు? శ్రీ
శివనారాయణ! ఆర్తరక్షణవిభాసీ! వేంకటేశప్రభూ!॥ 16

శా॥ కూడుంగ్రుడ్డయులేనివా రలమటల్ ఘోషింపఁగా నున్నవా
రాడన్ వేడుకలేవిలేవనుచు నారాటంబుతోనుందు రో
టేఁడా యీ దురవస్థ మాకృతమొ నీసృష్టిస్వభావంబొ? కొం
డాడన్లే మిఁకసంస్కరింపు శివరామా! వేంకటేశప్రభూ!॥ 17

శా॥ గట్టుంజేరిన నీటితుంపురులు శీఘ్రంబెండి నీ రూపుతా
నట్టుల్నీ పరతత్త్వమున్వదలి యిందందేగు నీయాణువుల్
పుట్టంజేరునో గుట్టఁజేరునో విరూపుల్జెంది నిజ్జేరునో?
పట్టై యాదుకొనంగరావె! మము దేవా! వేంకటేశప్రభూ!॥ 18

మ॥ తెవులో మంచియొ నీకయిన్విడక నాదే తెల్విపొమ్మంచు విం
తవిధి న్గోర్కెఫలింప నాఫలము నీ దాక్షిణ్యజంబైననున్
స్వవశాప్తంబని విఱ్ఱవీఁగి యిపుడా సత్యంబుఁగన్గొంటి నో
శివనారాయణదేవ! సత్వగుణరాశీ! వేంకటేశప్రభూ! ॥ 19

శా॥ నిన్నేనమ్మినవారి వ్రేళ్లపయిన న్లెక్కింపఁగావచ్చు స
న్నన్నా! నమ్మిన లోటులేదనుట సమ్యగ్విశ్రుతం బేటికో
యున్నామిచ్చుటఁ గోట్లుకోట్లుగను మాయుద్యోగ మిట్లేచరిం
పన్నిక్రీతమెజన్మజన్మ? శివరామా! వేంకటేశప్రభూ! ॥ 20

మ॥ దొసఁగుల్ గౌరవహాని లే దెచటవాదున్బాధయున్ రాదు దు
ర్వ్యసనాలోచనకింతచోటిడదు నిత్యానందముంగూర్చు న
భ్యసనార్హంబయిదక్కు నీస్మరణ భక్త్యావేశమొందించు మే
ల్మిసమాచారమెఱింగి నీకయితిసుమ్మా! వేంకటేశప్రభూ ! ॥ 21

మ॥ అవుఁగాము ల్తనచేతనున్నటుల వీఁడాటాడురాయంచునున్
సవుటాలేటికి నేర్చినేరక విపన్నత్వంబుచే నిష్పూడై
న విశిష్టమ్మును వ్యాజహీనమగు నీనాణెంపుదాక్షిణ్యము
న్నివనారాయణదేవ! నిక్కముగఁగంటిన్ వేంకటేశప్రభూ! ॥ 22

శా॥ ఎంతోవేడుక మక్కువంగొలుప నేయేబొమ్మలోపెట్టి సం
భ్రాంతంబౌమన ముంచునిల్పి నినునాహ్వానించి మేల్పూజ ని
న్నంతోషింపఁగఁజేయు కౌతుకముల న్సాగించుచున్నాము స
ర్వాంతర్యామివి చిత్తగింపు శివరామా! వేంకటేశప్రభూ!॥ 23

శా॥ ఈవెంమన్గలవన్నమాటఁగొని తానేసుష్కృతుల్జేసియు
న్నీవేచేసినటు ల్గణించుకొను దుర్నీతిం జడుం డాకృతి
ప్రావిర్భూతఫలానుభూతినయినన్ భావించునో లేదొ అ
నే వృత్తింగొనుచో స్వతంత్రుఁడను దానిన్ వేంకటేశప్రభూ! ॥ 24

శా॥ నీలావణ్యము మాశిశుత్వదశల న్నీహోయి మాతుష్టి నీ
లీల ల్మానడవళ్లఁ జూచుకొనుచుం గ్లేశంబుల న్విస్మృతిం
దూలందోలి భవద్విచిత్రకళ లిందున్లేవొకో యందుమ
య్యా! లక్ష్యంబిడి తేర్పరావె శివరామా! వేంకటేశప్రభూ! ॥ 25

మ॥ నవల ల్నాటకము ల్సినీమలు పురాణంబు ల్ప్రబంధాదు లే
కవులున్వ్రాయఁగలేని వైఖరిరసోత్కర్షన్ మహాసూత్రధా
రివి కల్పింతువనుక్షణం బభినవశ్రీ లోకరంగంబుల
న్నివనారాయణ! అద్భుతామితవధానీ! వేంకటేశప్రభూ! 26

మ॥ ఇవియిత్తైననులెస్సనాకనుచు నొక్కింతేనుభావింప న
వ్యవధానంబుగఁ దత్ప్రధాన మొనరింపంజాలినా వీర! యీ
వివరం బాత్మనెఱుంగియున్న నపడావేడ్కన్ దిగంద్రోసి యో
శివనారాయణ! కోరనే యమృతరాశిన్ వేంకటేశప్రభూ!॥ 27

శా॥ ఏమయ్యా! మొదలుండఁగా న త్వాలయు వేమీనీకు? లేకున్న ని
యీమాసృష్టి కవేల? నందెనఁగునని కేలాగు లేకుండు? నిం
దేమోగట్టని మిన్నకుండెదవు నీయీమాయావిలాసంబులన్
వ్యామోహంబిడ కూఱడింపు శివరామా! వేంకటేశప్రభూ!॥ 28

శా॥ ఓవిశ్వంభర! పాపకాననకృశానూ! ఆదిమధ్యాంతశూ
న్యా! వృద్ధిక్షయవర్జితా! చిరతరానందప్రదాతా! కృపా
బ్ధీ! విష్ణూ! సకలస్వతంత్రపదవర్తీ! సచ్చిదానందమూ
ర్తీ! వేదత్రయరూప! భో! శరణు తండ్రీ! వేంకటేశప్రభూ! ॥ 29

మ॥ అవి లేవో! యివి లేవు తెమ్మనుచు నిన్నర్థించువా రొక్కఁడున్
సవిమర్శన్ గడుదృప్తినో విసివియో చాలింత్రు యాచించు టీ
వో! విలాసంబుగ సుంతయున్విసువ కీవుల్ వివర్షింతు వో
శివనారాయణ! దాతృతాగ్రపదభాజీ! వేంకటేశప్రభూ! ॥ 30

మ॥ కనువాని న్వినువానిఁ జేయుపనులన్గానీ విచారించువా
నినిఁగానీ నినుఁగా స్మరింపవలెన న్సిద్ధాత్మతోఁ బూనుకొం
దునుమున్మందటఁ గాని తన్మయతనుండుఁ దత్క్రియావృత్తి నా
మనము న్నీదెసఁద్రిప్పుకొమ్ము శివరామా! వేంకటేశప్రభూ!॥ 31

శా॥ ప్రేమన్ జూపెడుబంధుమిత్రగురుసద్బృందంబులంగాంచి లో
నీమంచిన్గణియింతునా? విరసతన్వేధించుచోరారిదు
స్తోమంబుంగని నీమక్రూరతకునై దుఃఖింతునా? యేల నీ
వీమాడ్కిన్ ననుఁజుట్టుముట్టెదవు స్వామీ! వేంకటేశప్రభూ!॥ 32

మ॥ దివమెల్లన్ దమపొట్టకక్కఱతి నెందేఁజాకిరిం జేయుమా
నవు లేవేళనొ యెట్టికష్టములనో "నారాయణా! రావె కా
వవె" యం చార్తి వచించినంతటనె నీభక్తాళిఁగాఁ జూతు వో
శివనారాయణ! ఆర్తరక్షణవిభాసీ! వేంకటేశప్రభూ! ॥ 33

మ॥ కనులో నిన్గనుఁగోఁదలంచు తనువో కౌఁగింటినాసించు ని
న్విన వీనుల్గమకించు నిన్గలియ నువ్విళ్లూరుఁజిత్తం బను
క్షణము న్నీవు ప్రసన్నతన్ దజేసి యీసౌభాగ్యము ల్సచ్చిదం
శనుగూర్పన్ నినుఁబోల్పలేము శివరామా! వేంకటేశప్రభూ!॥ 34

మ॥ భయమున్గొల్పెదు భీతిఁజెందెదవు సంపద్భాజివైయుండు వే
దయునైయుండెదు సౌఖ్యమొందెదవు బాధన్గొందుచుం దబ్ధిలోఁ
బయనంబేగెదు గాలినాడెద వాకేపర్యాయ మయ్యారె! ని
ర్ణయమున్నే? యిటనీవిచిత్రతరచర్యల్ వేంకటేశప్రభూ!॥ 35

మ॥ పవలేమో పలుపాట్లు భక్తివెలయింపంజెల్లు జేయెల్ల ని
ద్రవరించున్ గలకాల మీనియతి చక్రంబట్టులం దొర్లదా
ర్ల విధిప్రేరణ కాయమేతొలఁగు నౌరా! భక్తి యిందెప్పుడో?
శివనారాయణ! చక్రపాణి! పరమేష్ఠీ! వేంకటేశప్రభూ!॥ 36

మ॥ గిలకన్లాగెడిభార మంతవడితోఁ గేలొక్కట న్లాగఁగాఁ
దలమే? త్వత్పదభక్తియన్గిలకమీఁద న్సంసృతీభార మె
ట్టులొలాగ న్గమకించు మాకుఁ జెవుకట్టు ల్మెల్తవారన్గూర్ప నం
దులఁ జిల్కన్గదె నీకృపారసముచింపుల్ వేంకటేశప్రభూ!॥ 37

శా॥ నీతోవైరముఁబూని యేకడలనేనిన్ సాటిలేరన్న వి
ఖ్యాతి న్గాంచిన హేమకశ్యపదశాస్యగ్రామణు ల్మొకు మే
ల్దూతల్గాఁగఁ దముగ్రచర్య పెనునీతుల్తెల్పుపాఠంబుఁగా
మాతండ్రీ! విధియించినావె? శివరామా! వేంకటేశప్రభూ!॥ 38

మ॥ సకలవ్యాప్తునినిన్నుఁ గొల్వవలయు న్సత్యంబహో; సాధుసే
వకు సౌముఖ్యముఁదాల్చుచిత్త మెపుడున్ బాధించుదుష్టారిసే
వకునై తూఁగదు; వారిదౌష్ట్యమును దుర్వ్యాపారతన్ గూల్చు టే
ప్రకటారాధనఁగా గణింపవలె నప్పా! వేంకటేశప్రభూ!॥ 39

మ॥ నవనీతంబునుమించి మెత్తనయియుండంబోలునీప్రేమ దు
ర్వ్యవసాయంబుల సంచరించుకుజనవ్రాతంబుల న్గోపగిం
పవు సంపద్విభవంబు వారలకె నింపంజూతు తన్ముక్తికిన్
న్శివనారాయణ! ప్రేమమార్గమనుకొంటిన్ వేంకటేశప్రభూ!॥ 40

శా॥ మాతో నేకలిగెంబయోకొనుచు మామాసంపదాపత్తి నెం
తోతోఁత్రైవెలయింపఁ గక్కఱతికద్దోనీకు? ప్రేమప్రభా
జాతావ్యాజకృపన్మరింతు, సకలాశాచక్రవర్తీ! జగ
న్నాత్మస్థానశుభప్రవర్తి! శివరామా! వేంకటేశప్రభూ! ॥ 41

శా॥ యోగానందసమాధిసంజనితదివ్యోంకారసంచారవి
ద్యాగానామృతపానసంతతసమాధానా! తదోంకారసం
జ్ఞాగర్భీకృతసర్వనాదబహుళానందానుసంధాన! ని
త్యాగూఢీకృతసంవిధాన! పరమాత్మా! వేంకటేశప్రభూ! ॥ 42

మ॥ "అవురా! యేనుఁగుమర్గు పైఁటతవురై యార్తి న్బడిన్వచ్చునీ
యువతిం జైతము విస్మరించి" తఁగ "నోహో! సంతభక్తార్తి నా
చెవులనోఁకిన నన్నె నేమఱతు" నన్సిద్ధప్రతిజ్ఞాంక మో
శివనారాయణ! తారకాణయిడవే! శ్రీవేంకటేశప్రభూ! ॥ 43

శా॥ లేదయ్యా! వెనుకం జభోగముల, నిర్లేపత్వముం జెందఁగా
రాదయ్యా! మఱి సౌక్యముందదుగు, సంరంభంబుతో నెప్పుడు
న్వైదయ్యా! కలదానికై, మెప్పుడున్ నిన్గాంక్షించుట లోప్పరను
న్మోదం బెత్తుట కేసుమయ్యా! శివరామా! వేంకటేశప్రభూ! ॥ 44

శా॥ నీవే మాయెడనుంట నిక్కమయిన న్నీసేవయే మాకు క్షే
మావిష్కారపథంబు; మంటను గణంబందగ్నిదాయున్న జ్వా
లాన్వృత్త్యాశ్రయపుష్టి నేకదరవ ల్భాసిల్లుటల్ దేవదే
వా! వేదాంతశుభస్వభావ! కనరావా! వేంకటేశప్రభూ! ॥ 45

మ॥ "అవధారించుఁ బిపీలికాదివిధిపర్యంతంబుఁ గావించు పె
ప్రవళి న్నాచిఱుకూఁయి నిద్దటియఁబోనా!" యంటెనిన్నాళ్ళు ల
వ్యవధానంబుగఁ గోర్కెలాటఁగన నీడ న్లొందు నెవ్వారితో
శివనారాయణ! నీవు వెల్గుటగుపించెం వేంకటేశప్రభూ! ॥ 46

శా॥ నాలోపంబుల నెన్ని తెల్పుకొనన నోండా? అండ? నీమేళ్ళుల
క్లైలెక్కింపఁగరావు నీ క్షమకు పోటీయున్నె? యౌదార్యకా
ర్యాలంకారమవీవు, శోభనగుణాఢ్యా! శంకరా! సార్వభౌ
మా! లక్ష్మీగిరిజాకళత్ర! శివరామా! వేంకటేశప్రభూ! ॥ 47

మ॥ రిపులు న్స్నేహితులంచు భక్తులకు లేరేకాదె? యెట్లుందు? శై
ల్లపుడు న్నీపయినిల్చుచిత్త మెటు లన్యంబెంచు? మాశ్శత్రులే
క పరుల్మిత్రులుఁగూడఁ జూడనయినన్గాంక్షింప రీమేని సాఁ
కుపని న్నామనినఁగాదె నీ భజనసాగుల్? వేంకటేశప్రభూ! ॥ 48

మ॥ కవుఁగిళ్లంబడి క్రంతలన్దిరిగి యంకాపాంకముల్జెందుచు
"న్లవమాత్రంబు విరామమేర్పడదు నిన్బ్రార్థింప" నంటి న్భలే!
కవుఁగిళ్ల న్మజిక్రంతలం దెచట నిన్గాంటి సర్వాత్మకా!
శివనారాయణ! సంశయంబువదలెన్ శ్రీవేంకటేశప్రభూ! ॥ 49

శా॥ ఎన్నోమారులు పల్కియుందు నను నీ పేమాపదన్దేల్చినన్
నిన్నేప్టింతునటంచు; నాతరుణమీడేల న్మఱొండేర్పుదాఁ
క న్నీమాటయె లేదు నిక్క మిది లెక్కన్సేయవీ వెంతు సు
మ్మన్న న్నాకిటనిల్వనౌనె శివరామా! వేంకటేశప్రభూ! ॥ 50

మ॥ "తునుఁగన్ధర్మము భూమికేనఱుగుదెంతున్ ధర్మసంస్థాపనం
బునకై" యన్ననియామకంబు సుఖదంబౌ? ధర్మమొందేనియున్
దునుఁగన్ బాఱఁగనీమియే సతతసంతోషప్రదంబౌక్కా? పో
వనురా నైనప్రయాసఁ దప్పుకొనలేవా! వేంకటేశప్రభూ! ॥ 51

మ॥ ఎవి నైవేద్యముఁబెట్టిన న్దినుట యింతేనెందునుంగాన మే
లవృథాతంతనిపించుచున్నయది లీలామానుషాకారివై
సవిలాసంబుఁగ నందుకోఁగదవె! మాసంతోషముల్మించ నో
శివనారాయణదేవ! భక్తిసులభా! శ్రీవెంకటేశప్రభూ! ॥ 52

మ॥ జగదాధారుఁడవీవు సర్వమును నీ సంపాదితంబై చెలం
గుఁగదా! యెయ్యది "రమ్మ నీవిపుడు కైకొ"మ్మంచు నీఁజాలువాఁ
డ? గురూత్తంసమ! నన్ సృజించి యిటులాడన్నిల్పు టీవేకదా!
మగుడ న్నన్గయికొమ్ము రమ్ము! శివరామా! వేంకటేశప్రభూ! 53

శా॥ నీమానక్షణమైన మాకు యుగముల్ నిండారు నాయుష్యమే
మో మాకల్పము, మంచిచెట్టలకు నెడ్డో చట్టము ల్పుట్టె మా
పై మప్పంబడకే శిలాక్షురము శేవ న్సాగు నేయిట్లు? కా
లామేయప్రతిభానుపాలనవిలాసా! వేంకటేశప్రభూ! ॥ 54

మ॥ మువురో నల్వురొ సంస్మృతింగలుగ నంహోమార్గులయ్యుం భరిం
పవశంబౌటరుదయ్యు మర్త్యులకు నప్పా! నీవొ యెన్నెన్నియో
భువనాళుల్ తదనంతజీవముల నెప్పున్ బ్రోతు ధర్మస్థితిం
శివనారాయణ! అచ్ఛుతాసనవిరాజీ! వేంకటేశప్రభూ! ॥ 55
మ॥ గుణినో, నిర్గుణినో, యసద్గుణినొ, నీకుంగూర్చుచందాన నా
గుణమున్ దిద్దుకొనంగరాదె యెవరెగ్గుల్గలుంగూర్చువె
త్తన మిందేరికినైన లేదుగద! సంత్రాణైకశీలా! స్వయం
మననానందవిహారలోల! శివరామా! వేంకటేశప్రభూ! ॥ 56
మ॥ గణనాతీతములైనలోకములలోఁ గామాదిసంగ్రస్థమై
ఘనధర్మచ్యుతి నింతకున్ మిగులులోకం బెద్దియోయుండి దా
నినిరక్షింపఁగ నేగియుండవలయున్నీ వట్లుగాకున్న నిం
దనయంబున్గనుపింపవా? నయవినోదా! వేంకటేశప్రభూ! ॥ 57
మ॥ కనుల న్నీనులఁ జేతుల న్పదములన్గాయంబున న్నీసమ
ర్చనమున్నేయఁగ దుర్లభుండవగు టీశా! మాటలొక్కింట సే
వనముం జేసెద నంతరాళగతి నాపల్కుల్నినుం జేయుఁబో
మ్మనుసంకల్పము కల్మిబల్మి శివరామా! వేంకటేశప్రభూ! ॥ 58
మ॥ వివరింప న్నవరింప లోకములకు న్విద్యాగురుస్థానవై
భవమున్గైకొని సర్వకాలముల సర్వప్రజ్ఞల న్గూర్చువాఁ
డవు నీవేకద! తల్లిదండ్రిగురుజాడల్దాల్చి ప్రేమప్రభ
న్శివనారాయణ! చిల్కుచుండెదవు తండ్రీ! వేంకటేశప్రభూ! ॥ 59
శా॥ మాకంటెన్గల రన్యలోకముల ధర్మస్థాపకుల్ శ్రేష్ఠు లా
లోకింప న్మెఱుఁగు ల్గ్రహింప మనుజు ల్పోరానిదూరంబు లే
లా కైవల్యపదార్హులౌట కది మేల్పాపేకదా! వారికే
నీ కల్పించితె రాకపోక లిటకు న్శ్రీవేంకటేశప్రభూ! ॥ 60
మ॥ అవిభాజ్యంబు విభాజ్యమున్నగునె నీయానందతత్త్వంబు చూ
డవె నీనాయెడ-సార్థకత్వమునగాఢంబౌట నీదృష్టిలో
నవిభాజ్యంబయి నాదుదృష్టిని విభాజ్యంబౌన? భేదస్థితి
న్శివనారాయణ! త్రోసి కల్పుకొనుమంటిన్ వేంకటేశప్రభూ! ॥ 61

శా॥ భావప్రౌఢిమ చేతనే కొలువు సంపాద్యంబుగాఁ దోఁచి త్వ
త్సేవానంద వశీకృతాఖిలతనూచేష్టత్వముం జెంది యే
యేవాక్యంబుల నెంతుమో తెలియ మాయీ మంచిచెట్టల్ క్షమా
ర్హావజ్ఞానములంచు నెంచు శివరామా! వేంకటేశప్రభూ! ॥ 62

మ॥ ఘనధర్మచ్యుతికల్గ వత్తు ననువాక్యంబే నిజంబైన ని
న్ననయం బిందెవసింపఁ జేయుటలు మా హస్తంబులం జిక్క నే
లనదే? నిత్యమధర్మకార్యముల దైన్యంబొంద నల్లేరుమీ
దను బండిన్నడిపించుటం జెఱుఁగరాదా! వేంకటేశప్రభూ! ॥ 63

మ॥ అవినీతిన్బడి నాదినాదియని నిత్యంబిందు స్వోత్కర్షఁగో
రి వరిష్ఠంబగు నేకవాదము విచారింపంగ లేమైతి మె
ట్లువిపంచించిన మాకుఁ దుట్టతుద నీలోఁ జేఱుకొంటేఁగదా
శివనారాయణ! నిత్య మచ్యుతవిలాసీ! వేంకటేశప్రభూ! ॥ 64

మ॥ గణనాతీతములైన రిక్కగము లాకాశంబునం దెందు న
త్యనపాయస్థితి సంచరించు వెలె నెద్దానన్ సమాప్తంబొ త
ద్ఘనతన్ నీకళఁ గాస్మరింతు మదియే దైవంబనన్వచ్చు నీ
యనుసంధానముఁ గందుమందె శివరామా! వేంకటేశప్రభూ! ॥ 65

మ॥ సకలప్రాణులు నీకళాణువులెగా సర్వజ్ఞ! యందొక్కటిం
కొకటిన్ ముక్తికినాశ్రయింప నగులాభ్యోత్సేక మేముండు దో
షకుతారంబు భవత్పదార్చనమయా; "సన్యాసిసన్యాసి రా
చుకొనన్ బూడిదెగాక రాలునొకో లక్ష్ముల్?" వేంకటేశప్రభూ!

మ॥ ఉవిదారూపముఁ బూరుషాకృతియు లేకుండుంగ దానీకు, సుం
తవిచారింపక యేయకాలమున సంకల్పించితో మాకు వా
ని, వికల్పంబొకయింత లేక చెలఁగె న్విశ్వేశ! మెప్పొఁగదే
శివనారాయణ! తద్విరామము విరించీ! వేంకటేశప్రభూ! ॥ 67

శా॥ ఏకాలంబునఁ బుట్టెనో జగతి? ఆయీలోన నెన్నింటిలో
నో కారే నరు లగ్రగణ్యులు కథాన్ప్రోషితంబైన గా
థే కాదే యిట వారిసాక్ష్యము సమర్థింపన్ జిరంజీవియై
మా కొక్కండును గానరాఁడు శివరామా! వేంకటేశప్రభూ! ॥ 68

STATE CENTRAL LIBRARY MADRAS

మ॥ ఎడలేకుండుభవత్పదార్చనముచే నెంతేనియుత్కృష్టత
న్నడయ న్జాలినవారిపాదరజము ల్నాబోంట్లపాపంబులన్
గడఁకన్ బాపి పవిత్రతన్ గొలిపి పర్వద్వారవీథిన్ లలి
న్నడపుం గాని యసత్సమాశ్రయతనానా? వేంకటేశప్రభూ! ॥ 69

మ॥ జవసత్వంబులపేర్మి నాకొకరు హెచ్చా? నాకు నేనన్నభా
వవిలాసంబున నిన్నిసాళ్లుఁజనె క్రేవ న్నీవెబోధించుచో
నెవరో యేటికిపోదెయంచు నిను నింతేనాదృతింజూడ నో
శివనారాయణ! తెల్వినేఁ డిటులవచ్చెన్ వేంకటేశప్రభూ! ॥ 70

మ॥ అనురాగంబొకటే సమస్తసుఖదుఃఖావాప్తికి న్మూలసా
ధన మద్దానఁనె యీషణత్రయము సంధార్యంబు దానన్ జనిం
చును కామాద్యరిషడ్విలాస, మిఁకవిజ్ఞు ల్నీపయింజూపుభ
క్త్యనురాగంబును నీదృశంబె? శివరామా! వేంకటేశప్రభూ!॥ 71

మ॥ రవులేపెక్కురు వారిజుట్టెడు గ్రహగ్రామంబులెన్నో? తదు
ద్భవజీవావళులెన్నో? వృద్ధి నవి యీవైపై నెన్నికానున్నవో?
అవగాహ్యంబె? యొకొక్కజీవి దినచర్యన్ వ్రాసిపోషింప నో
శివనారాయణ! అద్భుతావనవిలాసీ! వేంకటేశప్రభూ! ॥ 72

మ॥ అనురాగంబుఁ బరోపకారముననే యత్యంతమున్నిల్పి నీ
యనుసంధానము నీచరాచరసమస్తాశావకాశంబులఁ
దనుభావించి పరోపకారమున నిన్నుం బ్రీతినొందించు నె
మ్మనమందే నిజమైనభక్తి శివరామా! వేంకటేశప్రభూ! ॥ 73

శా॥ నీయాజ్ఞన్ సురలేని దాఁటఁగలరా? నిన్విస్మృతింజెంది యే
మే యేమేమొ యొనర్పఁబూనెదము స్వామీ! సత్కృపాదృష్టి మా
మాయజ్ఞానజముల్ క్షమించి జయమిమ్మా ప్రోవరమ్మా! సమ
స్తాయాసంబులడంపుమా!, వినతిఁగొమ్మా, వేంకటేశప్రభూ! ॥ 74

మ॥ భువనంబుల్ముకురంబులై చిటికెలో ముప్పోకలన్మాయు నీ
వ్యవసాయంబును జూపెడి న్గనుమ జీవంబు ల్జనింబొందుచో
వివిధప్రజ్ఞల సంస్మృతిన్మెలఁగుచో వేసారిన్జెందుచో
శివనారాయణ! సత్వముఖ్యగుణరాజీ! వేంకటేశప్రభూ! ॥ 75

శా॥ ఈకేల్వే సెడిలెక్కవేయ స్మరణంబీవాక్కునన్ సాగ నే
యేకాలం బవకాశమున్ వదల కందిందేగుచిత్తం బిసీ!
నాకేసిగ్గనిపించు నాజపము లన్నా! నవ్వగాదోటునీ
కాకక్కుర్తి సహించి ప్రోవు శివరామా! వేంకటేశప్రభూ! ॥ 76

మ॥ పరమాత్మన్నినువీడి యీకణము సంభ్రాంతి న్మహాసృష్టినీ
వఱకే జన్మలఁ గాలవాహిని నసంభావ్యోరు దూరస్థలాం
తరపాతంబయి తోటివారలు నిను న్దర్శింప నీక్షించి కా
తరయయ్యెన్ నినుఁగానలేక కనరాదా! వేంకటేశప్రభూ! ॥ 77

మ॥ కవలాభీతియుసాపరాధతయు బింకంబూడ్పఁగాఁ గర్మసం
భవమా సంసృతిలోఁ జికాకుపడి నీపైవాదుఁగల్పించుఁ బ్రా
రవిధానుండవటంచు మర్త్యుఁ డణుమాత్రంబేని గోషింప వో
శివనారాయణ! సత్కృపారసవిభాసీ! వేంకటేశప్రభూ!॥ 78

మ॥ ఒకరాజ్యంబున రాజుఁ గొల్చెడుసహోద్యోగిసంఘప్రణా
ళికపోల్కిన్వెలయించితే యుపసురాళిన్? మాధరాగోళపా
లకునిన్ దెల్పుమ భక్తిచే సతనివాల్లభ్యంబు మేమాలసిం
పకపొందన్వలె చిద్విలాస! శివరామా! వేంకటేశప్రభూ! ॥ 79

మ॥ విమలప్రజ్ఞులు, ధర్మసూక్ష్మముల మావృద్ధిన్ బ్రసాదింప ను
త్తమలోకంబులనుండి వచ్చుటలు తథ్యంబేమొ? ఆయుఃప్రమా
ణము జిజ్ఞాతృబలంబు స్వల్పమగుటంగాఁబోలు వారేగివ
చ్చుమహాసంధి యుగంబులేచనెడు విష్ణూ! వేంకటేశప్రభూ! ॥ 80

మ॥ యవసంబు ల్పుడిగాడ్పులన్పుడిసి యూర్ధ్వాధఃప్రచారంబులం
దు వెసన్దూఁగొనుభంగి జన్మమరణానుష్ఠానచక్రంబున
న్వివశత్వంబునఁ గ్రిందుమీఁదగుచు నుద్వేగించుజీవాళికిన్
శివనారాయణ! ముక్తి యెన్నటికొకో? శ్రీవేంకటేశప్రభూ! ॥ 81

మ॥ రవియొక్కండిడుకాంతినే మిగులదూరస్థు ల్భరింపంగలే
ర, వియత్ప్రాప్తరవిగ్రహప్రచయనిర్యద్భీమదీప్తిన్భరిం
చువియత్తత్త్వమునన్ వెలుంగు ప్రభ హెచ్చున్ బోల్పఁగాశక్యమే?
శివనారాయణ! తత్ప్రభాపరమభాసీ! వేంకటేశప్రభూ! ॥ 82

మ॥ నవరత్నాళి నికామగాములయి యందంబీయ దివ్యేంద్రనీ
లవికారంబగుచాయలో సకలమున్లగ్నంబుగాఁదోఁచె నెం
తవిచారించిన నీకుఁజాయకును భేదంబింతయుందోఁప దో
శివనారాయణ! ఆదితత్త్వపదభాజీ! వేంకటేశప్రభూ! ॥ 83

మ॥ సకలవ్యాప్తి, సమస్తకారణతయున్ సామాన్యమై నీకు మిం
టికి సామ్యంబుగలట్లుఁదోఁచు నదియేనీవన్నచో బాధకం
బొకఁడు న్గల్గునె? తన్నిజానిజకళావ్యూహంబులన్ జొన్పుమా
యకు నుచ్చాటనమంత్రమిమ్ము శివరామా! వేంకటేశప్రభూ!॥ 84

శా॥ భూనీరానలవాయుపూర్తి దెసలన్ బొల్పొందుగోళంబు లె
ద్దానం బుట్టి యెసంగి పొల్పునో నిత్యం బట్టియాకాశత
త్త్వానూనప్రభయే విరాట్ప్రభయుఁగా ధ్యానించుటే యాదిమూ
ర్తీ! నీధ్యానముఁగాగణింప సరిగాదే? వేంకటేశప్రభూ! ॥ 85

మ॥ తనలోఁ బుట్టినభూజలానలమరుత్తత్త్వంబులం దున్నశ
క్తిని యాకాశము కొంతచూపమిని దత్తేజోధికుండై స్వతం
త్రనియంతృత్వముఁ గల్గుదైవ మొకఁడుండంబోలు సర్వాఢ్యుఁ డం
చనిపించున్ సకలస్వతంత్ర! శివరామా! వేంకటేశప్రభూ! ॥ 86

మ॥ వడిచే బొంగరమే రవోంకరణమున్ బాటింప నెంతోవడిన్
గడకన్ మింట భ్రమించుగోళముల యోంకారారవాధిక్య మే
ర్పడునే యూహ మదింప నింతయని? తద్ధ్వానంబె యోంకారవా
చ్యుఁడవౌ నీరమణీయనాద మనిపించున్ వేంకటేశప్రభూ! ॥ 87

మ॥ అవికారున్నినుఁ జేర భూమ్యనలవాయ్వాకాశతత్త్వాళిదాఁ
టవలెన్ స్థూలవికారయుక్తతనువుండన్ దుర్ఘటంబద్ది మే
నవియన్ బాఱకమున్నె మానసబలవ్యాపారయోగంబునన్
శివనారాయణ! నన్నుఁజేర్చుకొనవా? శ్రీ వేంకటేశప్రభూ! ॥ 88

మ॥ పుడమిన్నీరము వీనిలోజ్వలన, మీమూఁటన్మరు, త్తాకసం
బెడమీకంతటనాల్గిఁటన్, బ్రకృతి యీయేనింట, నీచేతనే
ర్పడుబాహ్యప్రభ మాతనుస్థమగుచున్ బాలింప సృష్టింపఁగా
నడఁపన్ మాకును శక్తిఁగొల్పు పరమాత్మా! వేంకటేశప్రభూ! ॥

మ॥ భవదవ్యాజకృపారసంబు జినుకుల్ పైసోఁకఁగావచ్చుచో
నవినీతిన్బడి నేనొనర్చునపరాధానేకముల్ దావవ
హ్నివలెన్ వానినిమ్రింగుచుండవలయున్ నిత్యంబుఁ గాకున్న ని
ట్లవియింపన్ జెడుగుల్ ననున్ జెనకనౌనా? వేంకటేశప్రభూ! ॥ 90

మ॥ "ననుఁగొల్వన్వలెనన్నయాశ కనుగుణ్యంబౌ మనోదార్ఢ్య మిం
తని కీయన్వలె"నన్నయూహ భవదాత్మన్ బుట్టదో? దానివా
నినె చేకూర్చుకొనంగనిమ్మ"నుచు మానిత్వంబు సంధించెదో
జనకా! బింకముడిందె నీవెగతి శ్రీశా! వేంకటేశప్రభూ! ॥ 91

శా॥ రామా నీదరి కెన్నిమార్లో? ముదల న్రంజించుకార్యంబుకై
పోమో యెయ్యెడనో జనించి మఱలన్? భూతస్పృహాజ్జైంద కే
మేమో పల్కెడిమా కెఱుంగనగునే యేష్యంబు? మన్నించి యో
స్వామీ! మాకుఁబ్రబోధమిచ్చుటకు రావా? వేంకటేశప్రభూ! ॥

మ॥ అహాహా! నీప్రభ కోటిభాస్కరఘనాభాధిక్యమానంద్రము నా
కిహామం దండుశతాంశమేని కనరా దేమందు నోయయ్య! త
ద్గ్రిహయాళుస్పృహ మామకీనదురితవ్యాపారమేఘౌఘముల్
బహుళస్ఫూర్తిని నన్నుఁజుట్టుటనో యప్పా! వేంకటేశప్రభూ! ॥ 93

మ॥ నిరతంబు న్భవదీయనామమును వాణిం జేర్చుట ల్కృత్యము
"పరమేశార్పణ"మంచు వానికి భవత్పాదస్థితి న్గూర్చుట
ల్వరదా! తెల్లమెకాదె నీకు? నినుఁ గొల్వన్జూచునాకు న్భయం
కరవిఘ్నంబులు సోఁక నేమికతమోగా? వేంకటేశప్రభూ! ॥ 94

మ॥ నిను ధ్యానింపఁదలంచువెంటనె కడు న్దీవ్రంబులై లౌక్యమో
జనము ల్మ్రొందుగఁ జిత్తము న్మసరుఁ దచ్చాపల్యతంజిక్కుబు
ద్ధిని జక్కన్గదియింపఁ జాలమిని భక్తిన్నేర్పురాకుండె, ని
న్గనఁగా యోగ్యత కల్గుటెట్లో? నిగమాంకా! వేంకటేశప్రభూ!॥ 95

మ॥ ఎవరైన న్నినుఁగొల్వ నాసపడిరే నెంతేనియు న్వారిచి
త్తవికాసం బొనఁగూర్పఁజాలులలితోత్సాహంబు సంధింప కే
ల వికారంబులఁ గ్రుంగఁ గైకొనవు? తేలన్లేక భారాహతి
న్దవుదవ్వైపడువారిబాధ కనరాదా! వేంకటేశప్రభూ!॥ 96

మ॥ అసలేమూఢుఁడ, నందులోమఱపు క్రోధాదుల్కడునేర్పరు
ల్వ్యసనత్యక్తముగాఁగ నీవిడినదీర్ఘాయుష్య మెల్లగునో?
ముసుఁగౌ పూర్వఫలంబు తీఱకయమున్ముం దెట్టినూత్నాఘము
ల్వెసఁగన్వ్రవునొ యాముకోఁగదె దయాబ్ధీ! వేంకటేశప్రభూ!॥97

శా॥ ఎంతోయత్నమదేల? మేలుసమయం బేపార నావేళ నా
యంతస్సున్నఱలింతునీదెసకుఁ బొమ్మంచు న్వృథామానినై
కంతుప్రేరితవృత్తుల న్మనముఁ జిక్కంజేయుట న్నేఁడు నీ
చెంతంజేర్ప నసాధ్యమయ్యెడి యశశ్శ్రీ! వేంకటేశప్రభూ!॥ 98

మ॥ జనియెల్లం బొరపాట్లతోఁజనెడి వ్యర్థంబైన పూర్వార్ధము
న్ఘనయత్నంబున నుత్తరార్ధమునఁ జక్కంజేయ యోజించు చుం
టిని, ప్రారబ్ధము సంచితంబు నిచట న్జేయూఁత లేయానో? కా
వో? నను న్నీదయ యెట్లుతేర్చునొ?స్వయంభూ! వేంకటేశప్రభూ!॥99

మ॥ "అతిసర్వత్రవిసర్జయే" త్తనెడివాక్యార్థంబు నూత్నంబె? యు
ద్ధతకామార్తతఁ గన్నుఁగానమిని లోకాన్యసంఖ్యసౌఖ్యంబులం
బతితత్వంబుఁగడించి పాపఫలము న్వాయంగనే ర్వేసుటం
గతవార్ధంధము లిప్డు వ్యర్థములెగా! నా వేంకటేశప్రభూ!॥ 100

మ॥ కడుధీశక్తియు దేహదార్ఢ్యమును లోకం బేమొ నన్నుద్ధరిం
చెడునంచు న్నెరనమ్మి కోల్పడితిఁ జేసేత న్హరీ! శక్తులి
ట్లుడుగ న్బిక్కమొగంబునై చికొని యయ్యో!యంచు వాపోదు న
న్నడుగన్జేర నొకప్పుడే న్దలఁపవయ్యా! వేంకటేశప్రభూ!॥ 101

మ॥ కలకొంచెంబున నీవిఁ జూపితిని వాక్పారుష్యముం జోపితిఁ
బలుక న్సత్యమెకొంటి, నొండ్లకొఱకై బాధైన సాధించితి
న్గలలోఁగా కిటఁ దైహికంబయిన దుష్కామంబు వర్జించితి
న్నిలువం జేసితి వాక్కు నీగణనఁ గంటే! వేంకటేశప్రభూ! ॥ 102

మ॥ మదమున్న న్విషపాయిగాఁడు స్పృశియింపంబోఁడువహ్ని న్నరుం
డదిరా వచ్చుఫలం బెఱింగియును ద్రవ్యస్త్రీసుఖేచ్ఛం బడిం
బడిఁబాపౌఘములం జరించెడు నృశంసత్వంబున న్బాపమ
న్నది సద్యఃఫలదాయిఁ జేయఁగదవన్నా! వేంకటేశప్రభూ! ॥ 103

మ॥ ఘనకార్యం బొనరించి తన్పొగడిక న్గైకొంటకాదయ్యా నే
నొనరింపందగుదాన మత్కృతము లెంతో సూక్ష్మభాగంబులం
ట నిజంబైనను నామనంబు నయపంథాచారియేగాని దు
ర్వినియుక్తంబుగ లే దటంచనెద శౌరీ! వేంకటేశప్రభూ! ॥ 104

మ॥ అదిరా! మానసలాఘవత్వము కృతం బత్యల్పమైనం బదిం
బది దెప్పంగనుచుండుటబ్బురము! శంపాచంచలం బౌర! న
ల్బదియారేండ్లవయస్సుదాఁక నొనరింపంబడ్డమేల్కీడులం
జదువంజూడఁగనేల? నీవెఱుఁగవా! నావేంకటేశప్రభూ! ॥ 105

మ॥ గతమేమో గతమయ్యె, రోటఁ దలఁ జిక్కంజేసి రోఁకంటిపు
ర్వాతి తప్పన్వలెనంట వెఱ్ఱిగద! భారం బింక నీదే సుమీ!
కృతముం జూచి యనర్హుఁడంచనెదొ పోనీ పాపమంచుం దయా
మతిఁ గైకొందువొ? సర్వసంపదభిరామా! వేంకటేశప్రభూ!॥ 106

మ॥ అమలాంతఃకరణంబున న్మిగులనర్హాంబౌ ప్రమోదూతమా
ఘము గృష్ణార్థములోఁ దృతీయఁదగు శుక్రప్రాప్తవారంబున
న్సుమదామప్రభలీనునీశతకముం జోడించుకేల్దోయి నీ
కమలాంఘ్రిద్వయికి న్సమర్పితము నాకై వేంకటేశప్రభూ! । 107

మ॥ యతిరాజెవ్వరు? నీవ ప్రత్యహము సాహాయ్యంబు మాకిత్తు వే
యతుకుం జెందవు, యోగసంస్థితి ననన్యాయత్తచిత్తంబుతో
డుత నాసర్వము నీపదాగ్రగతినుండుంగాత మాచంద్రస
ద్వితతంబౌచు, భవత్కృపాగురుకళాప్తి న్వేంకటేశప్రభూ! ॥ 108

శ త క స్త బ క ము.

మాధవ శతక కదంబము.

ప్రథమోపాయనము.

శ్రీమహీళామణిన్ మిగుల చెన్నలరారు స్వరూపసంపదన్
హైమవతిన్ ప్రతాపమహిమాదికశక్తులచే సరస్వతీ
భామను సత్కళాగరిమఁ బ్రౌఢి - భరించుచు సర్వలౌకిక
క్షేమకరైకమూర్తివగు శ్రీకరు నిన్ను నుతింతు మాధవా!॥

చ॥ భువి జనియించి యిప్పటికిఁ బోయెను నల్బదియారువత్సరాల్
చివరకు నేడు తేలిన విశేషము లెవ్వియుఁగానరావు ని
త్యవిధివినా; మదీయకృతమైతగు నెయ్యది కూర్పవచ్చునం
చు విధిలిఖించెనో యలఁతిసూచనమైనను లేదు మాధవా! ॥ 2

మ॥ స్మృతి యింతేనియు లేనివ్యక్తి కడుగంభీరంబు నావర్తఘో
రతరంగంబు భయంకరంబయిన పారావారమం దామహో
ద్ధతి నిందందును మున్గితేలుగతి నాద్యంతంబులున్లేనిసం
సృతియన్వారిధి నాదుయాత్ర యగుదెంచెన్ వ్యర్థమై మాధవా! ॥

ఉ॥ కావలెనన్నటుల్ వెలితిగానినికామవిహారియైన పా
రావత మొక్కచో సుఖపరంపర మైమఱ పొందియుండ న
న్నావసరంబుఁజూచుకొని యాడకు డెప్పున డేఁగవచ్చి యా
లావు హరించి పోవునటులన్ మృతి పొంచెడుఁజెంత మాధవా ! ॥

తరల॥ ప్రబలమౌ ప్రకృతిప్రవాహము బాఱి మమ్ములనెట్ట మే
ల్గబగబన్ వడితోఁ బురాకృతకర్మముల్ పయిమూఁగ. ని
ల్వఁబడఁ గాల్నిల దేమితోఁచదు స్వాంతయోజనసేయ నీ
య్యుబుసుపోనిప్రసక్తిలో సుఖమున్నె యెరికి మాధవా! ॥ 5

చ॥ ప్రకృతిబలంబుకంటెను బురాకృతపాపఫలంబుకంటె మా
కిఁకను విలక్షణంబయిన స్వేచ్ఛ నొసంగితివొక్కొ? జీవవ
ర్తకమునఁ బుణ్యగౌరవముఁ దార్పఁజరించెడుచోటఁ జిత్తముల్
తికమకనొంది పాపములతెన్నునఁ బర్విడుచుండు మాధవా! ॥ 6

శా॥ పుట్టంధుల్ కనుగానరామి పతనంబుల్ కాంచుట ల్సాజమా
కట్టా! కొంతవివేకముండియు నసత్కార్యంబులన్ మూర్ఖపున్
బట్టుల్ దాల్చి ప్రపంచమాయఁబడు టేప్రారబ్ధమో? చూచుచున్
నష్టేటన్ బడి యెంతగింజుకొనినన్ వ్యర్థంబెగా మాధవా! ॥ 7

ఉత్సాహ॥ పూని యంతరాత్మ తెల్పుబోధమాని స్వాభిమా
నానిసర్గసృష్టి భ్రాంతినంది పూర్వపాపముల్
పో నడంపఁబోక పెంపుఁబొందఁ జేయుచుండుమా
కౌనె పాపముక్తి యెన్నఁడైనఁగాని మాధవా! ॥ 8

చ॥ జనిజనిఁ గ్రొత్తపాపముల సల్పెడుమా యఘసంచయోగ్రకృం
తనము యుగాంతకప్రళయదర్పమునందగునేమొ నీదుపా
వనకృప; నంతెగాని యడఁపన్వలె మేమె యటంటసున్న యా
పెనుపు నడంచి యోసుకృతిఁ బెంచియు తేర్పుము మమ్ము మాధవా॥ 9

వృ॥ కృషివాణిజ్యములను నష్టంబై కీలెడలిపడెడువారికిన్
సుపిమాదృష్టిని గ్రమవృద్ధిన్ రాజులు బుణమిడి కనునట్లుగన్
విషయాప్తిన్ సుకృతముపోవంగన్ వీడ్వడిమెదు ననుఁబోంట్లకున్
దృఢబోఁ బున్నెము నెరవీరాదే తీర్పమనుభయమె? మాధవా! ॥ 10

చ॥ ప్రకృతియెడారి కోరికలు బాడబవహ్నులు ద్వంద్వముల్ నిదా
ఘకృతఖరాగ్నివాయువులు క్రామముఖారులు దావవహ్నిన
ష్టకప్రళయోగ్రమేఘములు ప్రాణులకీకలిశక్తితప్తగం
ధకమును గ్రక్కుపర్వతము తాలిమి నిల్చుటయెట్లు మాధవా! ॥ 11

మ॥ ప్రకృతిశ్యామ భ్రమమానురక్తిఁగొలుపన్ ద్వంద్వాయతోరుస్థలిన్
వికృతిన్ సంజనితున్ బరుండనిడి తద్వీర్యంబజావ్ షణ్ణిరో
ధకు లుగ్రంబుగఁ గాలుసేతులకు బంధంబూన్చినొక్కన్ గలి
ప్రకటైరండరసంబు నుగ్గిడఁగఁ బాపంబెచ్చుదే? మాధవా! ॥ 12

వృ॥ కామాదులను గొల్వుగారడిఁ జూచునై
నీమానఁ గలితెల్వు నీతులే పాడునై
వేమారు లఘుయుక్తవీధినే యాడునై
యే మెట్లు నినుఁ జేరు టీశ్వరా! మాధవా!॥ 13

శా॥ యోగంబో! యజనంబొ! భక్తియొ! యెటో యోజించిపూన్కిన్ నినున్
రాగంబొప్ప సమాశ్రయించు నెడ నైంద్రంబైనవిఘ్నక్రియో
ద్వేగం బాత్మకుఁ దావకాన్యకృతులన్ బేరాసలన్ గొల్ప న
య్యో! గెల్వంగలమెట్టు లీబెడద, నీవూహింపుమా! మాధవా!॥ 14

వృ॥ ఆదె వసంతుఁడు క్రొత్తచిగురుల నలరుటలుగులు నూఱెడిన్
గొదమత్తుమ్మదనారిరవమదె కులుకుటువిదలువారెపో
యెదిరి చిల్కహుమాయిపయి మరుఁ డెగిరిదుముకుచుఁ బూగదల్
గుదులుగా నిగిడించెడిని యెటు కుదురుకొనుమది మాధవా!॥ 15

మ॥ స్మర సంసృష్టమహేంద్రజాల మెటులో మాయించినన్ క్రోధమ
త్సరలోభోన్మదపట్టభద్రగతి సంస్థాపించు రంధ్రంబు నె
ట్టిరవంతే గ్గనినంత నాకపతి "గాండీవంబు"గాఁదోఁచె మా
చెఱలిప్పట్టున బాసనై యొసగఁవే చేయూఁతమున్ మాధవా!॥ 16

వృ॥ అదేమో! భయోద్వేగమత్యంతమై మదిన్ని యెడన్నిల్వమాయత్నముం
గుదింపన్ గుదింపన్ దిగుల్వట్టెడుం గదే! రమ్ము రక్షింపఁగా మాధవా!॥

మ॥ కనిపాఱేసిన గాలికిన్ బెఱుగునీఁగల్ దోమలుం బోలు మూ
కనుకంపన్విడి కానఁజాలనిరహస్యస్థానము జ్జేరియుం
డిననీ కేమిసుఖంబు? మానుడులఁగానీ, చేష్టలంగాని కాం
చినచో నీకు వినోదమై ముదములన్ జేకూర్పవే మాధవా!॥ 18

మత్తాక్రీడ॥ కన్నబిడ్డకుఁ బాలొసంగిన కఱఁగు నన్నువ యౌవనం
బన్నభ్రాంతిని దాది మోమున నతనినూఁకెడి మూఢరీ
తి న్నయంబునువీడి యీప్రకృతిన్ మమున్ బడనూఁకి నీ
వెన్నఁ డేమఱియైనఁ గన్గొన వెదికతంబొకొ? మాధవా!॥ 19

ఉ॥ సత్యము లేదె లేద, కొనసాగిననున్ నెపమూనియుండు నౌ
ద్ధత్యము మెండు మోస మహాహా! పరిపూర్ణము రంకుబోఁవుటల్
నిత్యపథంబు లిట్టియవనీతుల కాకరమైనదుష్టసాం
గత్యము నాకు నేటికని కన్పడకుండెదవొక్కొ? మాధవా!॥ 20

అంబురుహము॥ పున్నెము చెల్లిన వెంటనె జీవము భూమిఁ బుట్టునటంద్రహో
యన్నిఁట నీకలియం దటుఁబుట్టెడి యంతకున్ గలదే యఘం
బెన్నఁగ నెంతవిరోధికినేనియు నిట్టిహైన్యము నీకు మా
పన్నశరణ్య! నతావనదివ్యపదాబ్జశోభిత మాధవా!॥ 21

మ॥ గిరిపాతంబుల హస్తిఘట్టనల సంకీర్ణాహిదష్టాళి కిం
కరసంఘర్షణలన్ దవాగ్నిహతులన్ గష్టంబులెన్నేని మే
ల్దరహాసంబుననోర్చి నిన్గొలిచి ప్రహ్లాదుండు రక్షార్హతన్
వఱలెన్ దాననొకింత లేకెటు తరింపన్ జాలుదున్ మాధవా!॥ 22

శా॥ కారావాసభరంబు తప్తసికతాగ్రస్థానభారాంచిత
ప్రారంభంబు కశాప్రహారములు నిర్దాక్షిణ్యసూచీముఖ
క్రూరాక్షిద్వయభేదనంబుఁ బువులన్ గొట్లాటగా గోపన
శ్రీరంజిల్లె వృథా మొఱల్ గొలుప తీఱె మాకిటన్ మాధవా!॥ 23

మ॥ కలసర్వస్వమెగాక నీకొఱకునై కన్నైన మేనైన నా
కులపాటింతయు లేక యీఁగనినభక్తుల్ రక్షణార్హత్వసి
ద్ధులుగా కీ ననుబోటి స్వార్థపరులందున్ సిద్ధికన్పట్టునే?
తలపై కత్తి "ప్రసీద!" నాఁ ద్రప హృదిన్ దట్టాడెడిన్ మాధవా!

మంజుభాషిణి॥ ఇటుచూడుమీ! తొలఁగి యేగ నేటికో?
మటు మాయమై చనఁగ మానుకొందునే?
త్రుటియైన నీస్మరణ తోడునీడవై
నటియింపు నీవెగతి నాకు మాధవా! ॥ 25

మ॥ సిరిపోఁ గానలడస్సి యప్పునకు స్వస్త్రీ పుత్త్రకుల్ దాల్మితోఁ
బరదాస్యంబునఁ గ్రుంగఁ బ్రేత వనసంవాసంబునన్ బుత్త్ర దు
ర్మరణంబుంగని భార్యకంఠమును ద్రెంపన్ దెంపువాటించి నీ
చరణధ్యానము వీడఁబోవని హరిశ్చంద్రుండె రక్షార్హుఁడే
మఱి మాబోంట్లవిలాప మర్హదశకిమ్మా! యెమ్మెయిన్ మాధవా!

మ॥ అలఁతన్ మిక్కిలిసోలి యస్థిగతదేహం బల్లలాడంగ నీ
ఘులునన్నంబును లేమిఁ బెన్మొసలి కాలున్‌లాగఁదూఁగాడి నీ
తలఁపేదిక్కుఁగ వేలవత్సరము లుద్యధ్యానియా హస్తిగా
కిల నాబోంట్లకు? రక్షణార్థులగుచున్ స్వేచ్ఛన్‌గనన్ మాధవా !
శా॥ నీవారన్నమె భుక్తి జీర్ణవసనానీకంబె పైకప్పు నెం
దేవీక్షించిన నింట నెప్పుడయినన్ నిప్పచ్చరం బింకసం
తోవిస్తార మహైన నిశ్చలత నెంతో భక్తి నిన్గొల్చి స
ద్భావుండైన కుచేలు నర్థాతురుఁ బాతాళాంతరస్థంబు మా
భావాంధత్వము నీదయార్ద్రదశకున్ బ్రాపెట్లగున్ మాధవా! ॥28
మ॥ విపరీతప్రతిభాషలన్ గ్రియల దుర్వీర్యత్వమున్ జూపుచున్
గృపఁబోనాడి సుసాధువర్తనులకున్ గీడ్పాటుసంధించు ని
త్రపులాపాపుల శిక్షకై వెడలు నీప్రస్థానకాలంబునం
దపనేయంబని కూయివెట్టుటకు వెన్కాటయ్యెడిన్ మాధవా!॥ 29
మ॥ తనుధర్మంబగు స్వప్రయోజనపరత్వంబూని నాదైన్యమే
ఘనమున్ యోజనయుండియున్ మనసుజిక్కంబట్టు దింకింతకం
టెనుదీవ్రంబగుదీనతన్ సుడియువానిన్ దేల్ప నీవేగుచుం
డినచో నామొఱ దుర్నిమిత్తమగునన్ జిత్తమ్మునన్ మాధవా! ॥30
శా॥ పాలన్ జక్కెఱసోకినట్లు సరసవ్యాపారసాహిత్యవా
గ్జాలంబుల్ జిగిమించు ప్రస్తరణమై సప్తస్వరోద్గీర్ణరా
గాలాపామరసత్సుధాంకితములై యం దీవు క్రీడింప నీ
బాళిన్ ద్రుంతునోయంచు విన్నపము దెల్పన్ జంకుదున్ మాధవా!॥
మ॥ శ్రితరక్షాగతి నీవు సర్వభువనశ్రీరంగమధ్యంబులం
దతిపుణ్యాత్మకులన్ బతివ్రతల సత్యప్రౌఢులన్ మానిసం
తతులన్ శ్రేష్ఠుల నర్హసత్కృతులతో ధన్యత్వముంగూర్చుచో
నతికింపంగమకింప నాచెఱల విఘ్నాశంక చే మాధవా!॥ 32
మ॥ తిరుశైలోన్నతపీఠదేశముల సాంద్రీభూతకేళీవనో
త్కరనానాసుమసౌరభార్ద్రిమయి చక్కన్ బించు నాపిల్లతె
మ్మెరలన్ నిద్దపుభక్తిబృందములతో మేల్‌హాయి వర్తించు నీ
వరసౌఖ్యంబున కంతరాయమని తెల్పన్ నాసాదన్ మాధవా!॥ 33

శా॥ అంతే లేని ప్రపంచసంతతులలో నష్టప్రకారాదగ్గమే
ల్సంతుల్ పోషణముల్ మృతుల్గురిచిరచ్చు లేసని క్షీరాబ్ధిలో
వింతౌ పాన్పున మేనువాల్చి యచటన్ విశ్రాంతినిద్రించు నీ
కెంతే భంగకమంచు నించుకయు నోరెత్తన్ వెఱన్ మాధవా!॥ 34

శా॥ "అమ్మేనడ్డకపెట్ట" దన్నటుల నాయారాటపున్ గారణం
బెమ్మైనే నైవివేయఁజూడ సమయం బింతేని గన్పట్ట దం
తమ్మై కర్మముజారుదాఁక నిటు లేదట్టాడినన్ గాని వీ
నిమ్మైఁద్రిప్పవె? కర్మమెల్లఁజనుటం కెన్నాళ్లకో! మాధవా! ॥ 35

పు ష్ప మా లి కా బ ం ధ ము.

చ॥ అలరులజాలరు ల్భయనయద్వయసాదృతి గీతిరీతి నీ
నెలవులఁ గ్రాలఁగానునిచి నిన్గొనియాడెద వాదభేదవృ
త్తులఁ బలుజాలులై మధువిధు ల్సధుసీర్షురిఁ బారి నీరిరం
సల నలతల్ లయింప సరి సద్రసవత్సవసేవ దైవమా! ॥ 36

శా॥ కాలేనోచ్చునో? చేయినోచ్చునోకొ? భక్తత్రాణతీవ్రాస్థచేఁ
జాలున్ మూాలయు నెన్న కేయుటికె దజ్ఞానాంధులౌదుష్టులెం
దాలోచింపరు తాకుతప్పుటలు స్వాస్థ్యంబూను నిన్జూడకే
నాలో జంకునఁ బీచుపీచుమను నన్నా! గుండెలో మాధవా!॥ 37

మ॥ అవులే! మిక్కిలిశ్రద్ధ నన్యములలో నాకృష్టుఁడైనట్టులుం
టివిగానీ మఱి దొంగచూడ్కులను వీనింగూడ నష్టప్రచూ
చువిశేషం బితఁడెట్లనే యెఱుఁగఁడంచున్ లోనభావించదే?
నవులాటా? యిఁకనైన రమ్మిచటి కన్నా! వేడెదన్ మాధవా!॥ 38

శా॥ నామాటే భవదాత్మలేనియెడ నిన్నాళ్లిట్లు జీవింపఁగా
సామర్థ్యంబది నాకెగల్గెడినె? సాక్షాద్భక్తియున్ వెల్గునే?
శ్రీమంతంబయి తుష్టినీఁగలుగు నీక్రీఁగంటి మేల్చూపు నా
పై ముంపై పనిఁగొంట నిక్కమని తెల్పన్ సాగెదన్ మాధవా!॥39

శా॥ అబ్బో! నీవటులోరమోామిడి త్వదాస్యంబున్ గరాగ్రంబు చా
టబ్బన్ బెట్టుచు మందహాసమున లక్ష్యంబన్ గనుంగీటు నీ
తబ్బిబ్బేఁగనలేనె యేటికిటులీతాటోటు వాగింపఁబో
కబ్బా! దండము నీదరిన్ గొనగదయ్యా! వేగమోమాధవా!॥ 40

మ॥ కలిగెన్ నీమది నాపయింగృప యశంకం బోచుం గాకున్న నా
నిలువెల్లన్ గరి నిండు గద్దదిక కన్నీ రిట్లలం బై యిటుల్
కలుగన్ గారణమున్నె నిన్దలపఁగాఁ గన్గొ మ్మిటుల్వచ్చి, నా
పలుకున్ సత్యముఁ జూడనైన నిటురావా! కాంచవా! మాధవా!॥

మ॥ నడువన్ జాలని వాని కేగదవె చెంతన్ సాయముండన్ దగున్
గడిదేఱన్ మఱి సాయమెందులకు? భక్తశ్రేష్ఠులౌ వారివెం
బడి నీపోవుట ముఖ్యమా? తదితరవ్యక్తిన్ సుమార్గంబునం
దిడఁగా ముఖ్యమ? చూచి నాకొఱకు రమ్మా! సమ్మతిన్ మాధవా!॥

శా॥ నీచూపేకరవయ్యె మాకెపుడుఁ, బోనీ పిల్వఁగాఁ బిల్వఁగా
నేచాటన్ నిలుచుండియో పలుకు దీవెన్నాళ్ళకేనంచు నో
రాఁచన్ వీనులఱిక్కఁ జేసి వినఁగా 'నాఁ' లేదు 'నూఁ' లేదిదే
మీ! చాతుర్యమ! పల్కఁ యింతకనకంబే! యింకెటో? మాధవా!॥

ఉ॥ 'ఓ'యనఁగందెదే? నడువనూనినఁ బాదము లర్గిపోవునే?
న్యాయవిచారణం బొకక్షణంబునకే తలక్రిందులౌనె? యె
బ్బే! యెటఁజూడఁ జాల మిదియే? సరసం? బెటనేర్చినావు? మా
నాయనగాదు! తుంటరితనం బెపుడెర్గవు రమ్ము మాధవా! ॥ 44

ఉ॥ నాకనకంబు పెన్నిధి, గుణంబులకుప్ప, సుధామరీచి, మా
ఱాకిడు కల్పవృక్షము, నయప్రభనొప్పెడికామధేనువు, వెం
దాఁకలి డప్పి శ్రాంతి యన కాశ్రితరక్షకుఁ బర్వులెత్తు సు
శ్రీకకృపార్ణవంబు వనుఁ జెందు టికెన్నటికోయి! మాధవా!॥ 45

ఉ॥ పోకుము పాఱిపోకు మెటుపోయిన తప్పను నాకు వీనిబా
ధాకతినత్వమంచు మదిఁ దద్దయు నమ్మెద వేమొ? మించుటా
ఱాకల నీడ వెంబడినె రాక తొలంగునటోయి నీపుర
మ్యాకృతిఁజూప కేకళలనాడినఁదప్పనె 'రమ్మ'! మాధవా!॥ 46

శా॥ నీ వన్నింటను నిండియుండుటనె మానిత్యోత్సవంబుల్ మనున్
నీవే సర్వము వీడి యేగినను లేనే లేవు సర్గంబు లే
ప్రాశస్త్యంబున నెందుడాఁగెదవు సర్వవ్యాపి! నాప్రేమాల నీ
యావిర్భావము కల్గనే వలయునయ్యా! రూఢిగన్ మాధవా!॥ 47

ఉ॥ ముష్టికి మొండిబండ శరమున్ బొనరించెదురీతి నిన్ననన్
గష్టములోర్చి యన్నముదకంబునునూపిరినాపి నీదరిన్
శిష్టగుమోడివేయనిది చెల్లదె? యోగ్యతకల్గదే? భళా!
యిష్టమువచ్చినట్లు విధియింపఁగ జంకవుసుంత మాధవా! ॥ 48

ఉ॥ చిత్రపుఁబల్కు కర్మమునశింపనివారికి ముక్తిలేదె? స
త్పాత్రత కీనిబంధనము బాధకమానె? యెఱుంగ మొక్కొ? సా
విత్రికథన్ మృకండజు పవిత్రచరిత్రయు నీకుయీవికే
మాత్రము నడ్డుగల్గునె? సమస్తజగత్ప్రభువంద్య! మాధవా! ॥ 49

మత్తకోకిల॥ ఏనెపంబుననైన నామము నెవ్వఁడేనియుఁ బల్కుచుం
బ్రాణమిాగినవాని పాపము భస్మమై కనుమోక్షమున్
మానితంబగుభక్తి నిత్యము మాన కాత్మపథంబునన్
ధ్యానమూనెడువాని కెయ్యది దాఁచియిచ్చెదు? మాధవా! ॥ 50

శా॥ ఏదోకోరికఁగోరి నీవొనఁగ నేనేమించు శ్రేష్ఠుండనన్
మాదమ్ముంగొని నీకునాకుఁగల ప్రేమగ్రంధిఁబోఁద్రెంచి చే
దాదూఱుంబడ నంతవెఱ్రినొకో? నిత్యం బూరకే పాడ నీ
ల్గాదన్ వారలుగల్గ రుండినను గల్గంబొఱ నోమాధవా!॥ 51

ఉ॥ రాముఁడ! సోముఁడా! యనిన రంజిలుదో? నినుమించువారు లే
రీమహి నీకునీవె తగు నీడనఁగా మదిసంతసింతువో?
పామరు లట్టులే వినుతిపాఠము లీవును మెచ్చుకొందువే?
యేమెయిసేవ నీహితమొ? యేర్పడఁబల్కఁగరాదె? మాధవా! ॥52

ఉ॥ నీవుగ్రహింపఁబోవనెడునిశ్చయమున్నను మంచిమంచివే
వేవియొ యేటితెచ్చి కడునెక్కుడుభక్తిని జేయిఁజూపి యా
యావరణీయవస్తువుల నన్నిఁటి మేమెగ్రసించుమాత్రకే
లావుగసంతసింతునె? భళా! యిదినైజమె యెందు? మాధవా! ॥ 53

శా॥ నాలోనుండెడు నిన్నుఁ దుష్టిపఱుపన్ సౌఖ్యంబులం దేనె ని
త్యాల్లోలాత్మతనున్న నీకునుసుఖం బత్యంతమాగాదె? యా
లీలన్ వాయువు నన్నపానములునున్ లేకుండఁగా మాడి నీ
కేలగ్గిచ్చినవారలయ్యెదరయా? ఋష్యగ్రణులు మాధవా! ॥ 54

శా॥ పోని మ్రొట్టులగాక కట్టఁ దిన సొమ్ముంగూర్చుకోలేని య
జ్ఞానాశక్తులకై నిజార్జితములోనన్ గొంతవెచ్చింప తా
నేనిన్ సౌఖ్యమువీడి పిల్లులుప నౌనే నీకుసంతోష మో
దీనానాథజనార్తివారణయశోర్ధీ! చిన్మయా! మాధవా! ॥ 55

చ॥ వినుతి సహస్రనామముల వేయివిధంబులఁజేయుకంటె నో
క్కనికిఁ దదార్తిపోనడఁపఁ గల్గినసాయమొనర్ప ధన్యవ
ర్తనమని నీకు హెచ్చుగుముదంబిడుటంచు దలంతుఁ బొట్టనిం
డునె పదివేలురిత్తలునుడుల్ పచరించిన నీకు మాధవా? ॥ 56

శా॥ ఆలన్ అప్పులఁగూడ నీస్థితియదార్థంబైనఁబంచేంద్రియ
శ్రీలీలల్ కనుపింపలేమి నవి సత్ప్రేమన్ బ్రదర్శింపలే
వేలా! నిన్గన మాకు వానినుతు లోయీ! యింద్రియజ్ఞానజీ
వాళుల్ మాపరిచర్య నీకొనఁగలేవా? మోద మో మాధవా? ॥

సుగంధి.॥ నీదిపేరు మాదినోరు నీతియో వినీతియో?
రాదుచెప్ప పోదుదెప్ప రాగమో విరాగమో?
యేదిలేదు కాదుపోదె హేయమో యుపాయమో?
వాదులేల సాధులీల వచ్చి తెల్పు మాధవా! ॥ 58

శా॥ ఏనింద్యాకృతినో సకాశమున కీవేతెంచి నానేరమిన్
“రానూవచ్చితి పోనుఁబోయి”తను మర్మంబాడకే చూపుమీ
నీనైజంబయి యెట్టిలోకములయందేన్ సుప్రసిద్ధంబు ని
త్యానందప్రద దివ్యమంగళకరంబౌరూపమున్ మాధవా! ॥ 59

మ॥ నినుఁ జూడన్ బెనుపొందుకౌతుకమునన్ నిత్యంబు రమ్మందు న
త్యనుకంపాగతి వచ్చెదేని భవదీయంబైన విశ్వాకృతిన్
గనుఁగోఁజాదునొ లేనొ? నాదయినయుత్కంఠానురూపంబుఁగా
మునుముందే ఘనదార్ఢ్యమి మ్మచలదాత్మున్ జేయఁగా మాధవా!

వృ॥ ఇట సుఖమల్పము భరమగుదుఃఖమె హితమిడువారలె లేరుగా
యెటఁగనఁ బాపపుపనులకు నాసల నెనఁగొనఁజేయుటె మెండుగా
త్రుటియును నీ వెట నెనఁగుటెఱింగియు దొరవని వేడుటె లేదుగా
అటమటమొండగు నిటఁజరియించిన నన్నుట నెఱుంగవె? మాధవా! ।

మత్తకోకిల॥ అన్నివస్తువులందు నుందను టాలకించిన యాదిగా
నెన్నరాని కడిందిచింత వహించె జిత్తము నిత్యమే
మన్నమున్ బచనంబొనర్చెదునప్పుడున్ దినునప్పు డీ
వెన్నిబాధల నొందుదోయని యేమిసేయుదు మాధవా! ॥ 62

శా॥ అయ్యో! మాయతిచారసంజనితరోగాక్రాంతి నీవెంతఁగా
డయ్యంగల్గునొ? మామరాశఁ దగవాడన్ గల్గుపోరాటలన్
వ్రయ్యంబడ్డయశక్తుతో నెటులుగాఁ బ్రాణంబు లీవీగదో?
అయ్యో! దుర్భరగర్భవాసముల నెట్లల్లాడెదో? మాధవా?! ॥ 63

శా॥ సృష్టింగల్గెడిజీవకోట్ల సుఖసంతృప్తుల్విశేషంబులే
ర్కృష్టంబుంబడువారె పెక్కు రఖరాక్రాంతిం జెలంబొంద నీ
కిష్టంబయ్యెనె? బాధ దేహమున నొక్కింతెక్కుడో తోఁప ను
త్కృష్టాస్వస్థత తోఁచుమా కటులఁగాదే నీకునున్ మాధవా!॥ 64

శా॥ నీవేలోకముగాఁ భజించినను రానేరా వెటో వచ్చితే
నీ వప్డే మఱిపుట్టరానిగతి సంప్రాప్తాత్మ జీవాళికిన్
నీవైదగ్ధ్యమదేమొకాని యరులై నిన్ దిట్టువారిన్ ద్రుటిన్
శ్రీవైకుంఠముఁ జేరబంపెదవు దాక్షిణ్యంబుతో మాధవా! ॥ 65

శా॥ ఐదేళ్లప్పుడె తండ్రిహింసలకు జంకన్ మానెలే కెప్డు నీ
పాదధ్యానసమాధి నిన్గొలుచునా ప్రహ్లాదు సంసారదు
ర్యాదోరాశిని ద్రోసి తజ్జనకు నీకత్యుగ్రవైరిన్ దయా
ప్రాదుర్భావత నిట్టె మోక్షమునకంపన్ న్యాయమే మాధవా! ॥

ఉ॥ అంతటిచిన్నవాఁడె ధ్రువుఁడట్టు లనన్యమచంచలంబు న
త్యంతపవిత్రమాత్మకృతమైనమహార్చన నిన్నుఁ గొల్వఁగా
శ్శాంతముదాఁక నేలుమని యల్లన మాయను ద్రోసినావు దు
ర్దాంతునిగంసు వెంటనె సుధర్మకుఁ బంపితివెట్లు? మాధవా! 67

చ॥ వినయము ప్రేమ భక్తిఁ బ్రభవించెడుత్వద్గతమానసోర్ధువ
ర్తనములకల్లెఁ జూడ శతధాబలవత్తరగాఢతీక్ష్ణభా
వనమును బెంచు నీపయిని వైరసమాకలనంబుఁ బూనన వం
చమను దినచర్య స్వానుభవశోభ నెఱింగెదనయ్య! మాధవా! ॥ 68

వృ॥ బతిమాలన్ మఱిభంగపడన్ గనుపట్టవు నీ వొకనాఁటికే
నతిక్రూరత్వమునంది శరించినయప్పుడుగాని జనింపదే?
మతి నాపై దయ? మాటలికేటికి? మానముమాని వెలార్చెదన్
శతథా నీదగుశక్తిసమస్తముఁ జక్కనిల్వుము మాధవా! ॥ 69

మ॥ గురుఁడౌ శుక్రుఁడు మోసమౌననిన సంకోచింప కత్యంతభ
క్తిరసావేశత వానిసర్వమును నీకే ధారవోసెంగదా!
సరసుండై బలిచక్రవర్తి యది నీశౌర్యార్జితంబట్లు ని
ష్కరుణన్ వానిరసాతలంబునకుఁద్రొక్కన్ బాడియే? మాధవా! ॥

రథోద్ధతము

ఇంటిగుట్టు బయలెక్కనంచునా తుంటరీ! తిరిగితోఁచె దాత్మలో?
నంటియుండు మట నాడకీడకున్ గెంటిపోక పరికించి మాధవా! ॥

మ॥ నినుదూఱన్ మనసౌనె నాకిచట నానిశ్రేయసాధానవ
ర్తనపుండిట్టుపుఁబట్టుగొమ్మవు దురంతంబైనప్రారబ్ధవా
హినికిన్ దేపవు సంచితోపలచమూహేరాళవర్షంబునా
పను వజ్రాంచితఛత్రతుల్యుఁడవునై వర్తింతు వో మాధవా! ॥ 72

వృ॥ నాకాహారము పానీయంబును నర్మసఖిత్వమె కాక యా
లోకింపంబడి చేకోఁగాఁబడులోకములన్నియు నీవెగా
శోకాద్యుగ్రవికారాదుల్ నినెచూపును మిక్కిలిప్రాపుగా
నాఁకొంటెంగడు నీకై నిన్విడనాడసహింతునె మాధవా? ॥ 73

శా॥ నేనే నిన్ హృదినాపి యెచ్చటికినేనిన్ బోవనీనంచు దు
ర్మానిత్వంబునఁ బల్కనెప్పుడును సమ్మానార్హులై భక్తిని
ష్ఠానూనత్వముతోఁ జెలంగుమహితుల్ చాలంగనున్నార ల
ట్లైనన్ నీవు సహస్రధాముఁడవు కావా కోరినన్? మాధవా?॥ 74

వృ॥ నీదాసదాసానుదాసాంఘ్రిరేణ్వామనిన్ శ్రేష్ఠమానం చెదన్
నేదాల్పఁగాఁజాలునర్హత్వసిద్ధిన్ మహిన్ నిత్యముంగోరెదన్
గాదంచు నీవట్లుపోఁగాదటంచున్ దెగం బల్కనేనెప్పుడున్
నీదండయున్ వారినిర్ణిద్రమా ప్రేమనే కోరుదున్ మాధవా! ॥ 75

చ॥ కదలఁగనీక పెన్విసువుగాఁగనుపింపఁగ నిన్ను నెప్డునా
హృదయమునందె నిల్పుటలు హింసయొనర్పఁగఁగాదుసు మ్మనం
తదశల నీ వనంతగుణతన్ సుఖమొందెదుగాదె నీకు నె
య్యది విసుగయ్యెడున్ బహుదయాపరచిన్మయమూర్తి మాధవా?॥

పంచచామరము॥ అనాధనాధ! సర్వకారణా! భయాపహారణా!
ఘనాఘనాశకానురాగగౌరవ ప్రసారణా!
మునీంద్రవంద్యవేదపాదభూతకృద్వసుంధరా!
దినేంద్రకోటితుల్యదివ్యదీప్తతేజ! మాధవా! ॥ 77

చ॥ పిలిచిన మాఱువల్కవని ప్రేమమెయిన్ జనుదేవటంచు కొం
దలపడితిన్ బహిర్విలసనంబుల నీపాడఁ బోల్పలేక, లో
పలఁగల నాసహస్రదళ పద్మమునన్ సుఖముండి హృన్ముఖో
చ్ఛలనజనాదరూపమున సన్నిధినిచ్చు టెఱుంగ మాధవా! ॥ 78

వృ॥ కడున్ బసితనంబునుండియును మేల్కరుణ దైవారఁగా
వడిన్ జెడుగొనర్పు వేళలను సుస్వరము పెంపొందఁగా
ముడుంగక సదా చెవిన్ హితముగాఁబొనరదే కీడగున్
సుఁడీ! యనెడి యంతరాత్మగతిఁ బోల్పుదు నెనిన్? మాధవా!॥ 79

ఉ॥ ఊహల నొచితిన్ నుడులనొప్పుగుపొందిక నిన్నుఁగొల్చు స
న్నాహమునన్ వినమ్రతయు నల్వురుమెచ్చెడు లా గొనర్చు మే
ల్సాహస మున్నె నాకనుచు జంకెద; నెవ్వరిమెచ్చుకోలు నే
లా? హృదినున్ననీకు హితమైనఁ; గృతార్థుఁడ నౌదు మాధవా!॥

మ॥ పొడవో పొట్టియొ లావొ సన్నమొ సుఖంబో కాదొ భాగ్యంబొ లే
మిడియో నేర్పొ జడత్వమో రసమొ తన్మిథ్యాత్వమోనాఁక యొ
ట్టెడువీఁ డన్ వగలేక మేలుపరిపాటిన్ గూర్తు నీప్రేమ మె
ప్పుడు; వ్యత్యాసము వారివారికృతి సంభూతంబెగా మాధవా! 81

వంశస్థవృత్తము.

సమస్తవిద్యాసతతప్రసారకా! సుమంగళప్రాంశువసుంధరాధిపా!
భ్రమజ్జనోత్తారణపాండితీధురా! నమోనమస్తే నతనాథ! మాధవా!

చ॥ కరములుమోడ్చి నిశ్చలతఁగైకొనినిల్చుచు నీదుసేవయై
వఱలునె మాకుఁ జేరజని పాదములొత్తుటొ డప్పిపోవఁగా
సురుచిరనీరమిచ్చుటయొ చొక్కఁగ వీవన వీఁచుటో యొకం
డెఱుగము నీదుపోబడి విశృంఖలవేగమునొంద మాధవా! ॥ 83

ఉ॥ సన్నిధిలేదు సేవకను జాలి ప్రమాదఫలంబెగాక యే
మున్నది? చూడ నీచరణమొక్కటికే ధరచాలనప్పు డో
యన్న! తరంబెఱుంగని యపాశ నలందురు చుంటెగాదె? యా
పన్నజనార్తివారణశుభాకృతి రాగదవయ్య! మాధవా! ॥ 84

చ॥ పఱపినసృష్టి తన్నియమబద్ధముగాఁ గొనసాగుచున్ దదం
తరములనున్ననిన్ను బహుధాపరిచర్యలఁ జొక్కఁజేయఁగాఁ
బరవశమైనఁ గన్మొగిచి భవ్యసుషుప్తిసుఖంబుఁజెందెదో
మఱలని దివ్యయోగికసమాధి సమీహితవృత్తి? మాధవా! ॥ 85

శా॥ ఏలా! లేవవు! మత్తకోకిలలసాహిత్యంబుఁ బాడన్ శ్రమల్
వ్రీలం జక్కనిపంచచామరములన్ వీవంగఁ బల్తావులన్
గ్రాలంజాలినచంపకోత్పల సమర్చన్? -మేలు-మత్తేభశా
ర్దూలాక్రాంతినిగాని లేవవో? లగింతున్ వానినిన్ మాధవా! ॥ 86

వృ॥ వృత్తములలోనఁ బరమోత్తమపరీమళము హత్తు
కుసుమాఖ్యముల తావియున్
జిత్త మిగురొత్త నుడినెత్తు ద్విజసత్తముల మొత్తముల
రాగముల యీవియున్
సత్తువలెసంగ నినునెత్తుకొనిస్వారిజనుమత్తమృగరాజములకీవియున్
గుత్తముగనుండునని యుత్తరిరచింతుఁగృతిఁజిత్తమునకెక్కెడినె? మాధవా!

శా॥ సర్వజ్ఞుండవు సర్వశక్తులును నీస్వాధీనముల్ గుంపులై
సర్వజ్ఞానములున్ సమగ్రగతి నీసాన్నిధ్యముం దాడునం
తర్వాణీంద్రుఁడవైన నీకు రుచియౌనా? వచ్చియున్ రాక నేఁ
బర్వం జేసెడిపద్యవైఖరులు నాభావంబులున్ మాధవా!॥ 88

గేయం॥ ధ్యానమనుకొల్మినీగానమనుమేల్మినిడిదానిపయిఁదాల్మిమెయి
నూహాలన్ । పానరుచులీనఁగాసూనములుగా ద్విజవితానములుఁగా
మృగవిధానముల్ । గా నతులవీజనల్గా నెనయ మల్చికళలీను సొగ
సైనపెనుహారమున్ । బూనికనొనర్తు నింపౌనె? ధరియించెదె?
యనూనదయఁజూపుపస మాధవా!॥ 89

చ॥ లలిఁగొని చూపుమేర కవలంగలవానినె చూడలేను భూ
స్థలి నిఁక విశ్వరూపునినుఁ జక్కఁగఁ గన్గొననౌనె? తోలుచూ
పుల ననుమాటలే కెపుడుఁబోరుదుఁ జూపుము నీదురూపటం
చలవికిమీరునాశ నపహాస్యుఁడనయ్యెదఁ జూడు మాధవా! 90

చ॥ ముకురములోనికొండఁ దనమూపునకెత్తుమటంచుఁ బోరుబా
లకువలెఁ గొంచెపున్ జగముల్ ప్రతిబింబితమౌ భవద్విరా
డ్ప్రకటతరోరురూపమును బట్టయతించెడునామమూర్ఖవ
ర్తకమునకున్ హసింతువె? నిరంజనభాస్వదభిజ్ఞ! మాధవా!॥ 91

శా॥ నీలావణ్యము చిత్తమోహకముగా నిండై నభోవీధి నా
లోలచ్చిత్రకళామణిప్రభ సమాలోక్యర్క్షసన్నాహసు
శ్రీలన్ నిత్యము విందొనర్ప మఱివేరే? విశ్వరూపంబు? మా
యాలీలన్ భ్రమఁగొంటెగాక బహురమ్యావిష్క్రియా! మాధవా!

మ॥ బహురమ్యాకృతులన్ మనోహరబహుధ్వానప్రసక్తిన్, శ్రమా
పహమందానిలపాళి రుచ్యబహుసద్వస్తుక్రమాళిన్, ముహు
ర్ముహురానందమొసంగు సేవనల మమ్ము న్నిత్యమున్ సాకునీ
కహహా! మేమొకసేవఁజేయఁగలమయ్యా! పూనినన్ మాధవా!॥ 93

ఉ॥ చేఁపినపాలు బిడ్డకిడి చెందు సుఖంబును మాత; నీవున
ట్లే పలురీతులన్ మమతలెక్కఁన మాకొనరించుసేవలన్
గైపొనరించు సమ్మదముఁ గాంతువుగాక, సుఖంబు నీకునీ
నోపినసేవఁజేయఁగల యొద్దిక మాకడనున్నె? మాధవా!॥ 94

మ॥ కరతాళంబులుఁ గంఠగానములు నాల్కన్ గైతలున్ గాళ్ళనృ
త్యరవోద్రేకముఁ గండ్లనిశ్చలితయోగాసక్తమౌచూపు మేన్
గరి సర్వోన్ముఖవృత్తిఁ జిత్తము నినున్ గాంక్షించుచో నైనసం
బరమున్ నీవును గొంతఁగైకొనఁగరమ్మా! మేలగున్ మాధవా!॥ 95

మ॥ ఎపుడీహృత్పుటి నీదుచింతనము తేకెత్తున్ మహానందమై
యపుడే దివ్యకళాఢ్యమాదివము తద్వ్యాహారముల్ సున్నలై
నపుడే దట్టపుఁగారుచీఁకటి వికారాదుల్ హృదిన్ మూఁగు టీ
విపరీతంబులఁ గ్రాఁగలేను హృదినీవే నిల్వవే! మాధవా!॥ 96

చ॥ క్షణికశతాంశకాలమును సన్నిధితప్పినయే న్ధణంధణం
ధణయను మ్రోతలన్ బహువిధంబులఁ జుట్టునుమూఁగి తాకృదు
ర్గుణములు పెన్నుడుల్ నెఱపి గోడునముంచ యతించుతన్నివా
రణ మతికష్టసాధ్యమగు రమ్మిట నాదుకొనంగ! మాధవా!॥ 97

మ॥ ఉదయంబౌరవియగ్రదీప్తులకె పాయున్ గారుచీఁకట్లు సా
మది నీనీడ యొకింతసోక నటులే మచ్చైనలేకుండ దు
ర్మదముఖ్యంబు లడంగినాశనముగున్ రాత్రిందివద్వంద్వకా
పద లేకుండ సతంబు నీస్మరణకున్ బ్రాపీఁగదే మాధవా!॥ 98

మ॥ అదె దీప్తాకృతు లాకసంబున సహస్రానేకముల్ గుంపులై
యుదయాస్తగతిలేనిదీప్తులఁ ద్వదీయోపాసనానందసం
పద నృత్యంబునొనర్చు పెంపు లెసఁటన్ వర్తిల్లుఁగన్మానసినన్
సదయా! కన్నులవిప్పునం దదియొకాంచన్ జేయవే! మాధవా!॥ 99

శా॥ జ్యోతిర్గోళశతంబు లాకసమున్ జొత్తెంచి రవిప్పనన్
జేతోమోదముగాఁ జరించి తమకంటెన్ గోటిరెట్లెక్కుడై
నీతత్త్వప్రభలోనఁ జేరుటలు కంటిన్ నామనోవీథి సా
రిటిన్ నన్నునుఁ జేర్చుకోఁగదవె తండ్రీ! నీమెయిన్ మాధవా!॥100

ద్రు॥ వి॥ మధురవీక్షణమండితపావకా! మధురవిగ్రహమానితభూకళా
మధురకార్యసమర్పితమానసా! మధురభక్తిసుమప్రియ! మాధవా!॥

ద్రు॥ వి॥ కరుణ నీకడకన్నుల జార్చఁగా వరసుధారసవర్షము లోకమున్
బరమసౌఖ్యశుభస్థితి నిల్పెడున్ దరరథాంగగదాధర! మాధవా!॥

ఉత్సాహ॥ స్వామి యెందు జడతలేనిభక్తి సంతతంబు నీ
నామకీర్తనమునుబూని నాదునిత్యసద్విధిన్
నీమ మొప్ప నసదుమాని నెగ్గఁగల్గు ధార్ఢ్యమున్
భూమెలన్ని యెఱుఁగఁజాలు బుద్ధినీవె! మాధవా!॥ 03

పృథ్వి॥ అమూల్యమగు నీ కృపామయకటాక్షరోచిర్గతిన్
భ్రమాముఖహిమప్రపంచకవిపాటనం బబ్బుటన్
శమాదిసుగుణాఢ్యులై మును లెసంగి రుద్యత్ప్రభన్
నమోనమ! తరింపఁజేయుమి! యినప్రభా! మాధవా! ॥ 104

చ॥ భువననిదాన! దానవవిభుక్రథన త్వరమానమానసో
త్సవబహుమానమానితవిధానవధానకళాభిమాన! మా
నవపరిమాణమానగణనక్రమదూరగుణాసమాన! మా
నవనవభక్తిసారకలనన్ గనమానకుమయ్య! మాధవా! ॥ 105

చ॥ విని కొనియాడి పాడి సరవిన్ విరివిన్ గని పెంచి మించుసే
వనమునఁ గూడిమాడి తెగువన్ బగవత్తిలి మున్ను సన్నవా
ర్లను ఘనధీనిదానమొనరన్ దనరించుట విన్కిఁ బూన్కి నా
మనమున నిన్నె యెన్న ననుమానము మానితినయ్య! మాధవా!॥

ఉ॥ పావనమైననీకృపకుఁ బాత్రుఁడనౌటకుఁ జేయఁదగ్గవే
వోవిధులున్నవంచు మనువు ల్విబుధుల్వచియింత్రు వానిచే
భావము నీపయిన్ నిలుచుభంగి పొసంగుట లేదు నాకు రా
వే వినవే మొఱన్! బలుకవే తగుభక్తిపథంబు మాధవా! ॥ 107

ఉ॥ అబ్బురమయ్య! బీజమెదియైనను దద్గతవస్తువృద్ధికిన్
నిబ్బరమైనసూటి ధరణిన్ దగుసారమెసంగుచుంట, ని
ట్లుబ్బు నొసంగుసృష్టి సమయోచితభోజ్యముగాఁగ నిల్పునీ
ప్రబ్బుదయావిశాలతకుఁ బ్రాంజలిఁ జేసెదనయ్య! మాధవా! ॥ 108

మాధవ శతక కదంబము.

ద్వితీయోపాయనము.

శ్రీసుఖరాజ్యభోగరస శేముషులన్ దెగతెంపులేక నిం
డై సకలేప్సితప్రదమునై యమృతంబులఁ జిల్కు నీజగ
న్న్యాసవిలాస మెంతకనినన్ గనువిందొనఁగూర్చుఁగానఁ దం
డ్రీ! సముదీర్ణవృత్తిఁ బ్రకటించెదఁ దత్కళ లిందు మాధవా!

ఉ॥ దుష్టులోనర్చుపీడలను దోలి సమస్తజగంబు శాంతమై
తుష్టిసుఖంబు నొందఁ దమదోర్బలధీబలశక్తిఁ గీర్తిను
త్కృష్టతఁగాంచి మున్ జనినధీరులు నీయవతారమూర్తులే
స్పష్టమటంచు నమ్మి యిటఁబాడెదఁ దత్కథలెల్ల మాధవా! 2

ఉ॥ చీకటియుంటనే వెలుఁగు చెందెడు మిక్కిలిశోభ చేదు మున్
సోఁకుటచేతనే పెఱరుచుల్ కడుఁగమ్మఁదనంబుఁ గాంచు ట
ల్లే కుటిలాత్ములన్ సుజనలీలలు విస్తృతకీర్తినొందు నీ
యాకృతులేసు మీద్వితయమంచు గణించెద నిందు మాధవా! 3

ఉ॥ మాలికలన్ హసించు కృతమాలికనాఁదగు నేటిలోన మేల్
చాలికలై జగంబునడి చాలిఁకనంచును స్వేచ్ఛ వింతలా
తూలిక లంబుభంగగతిఁ దూలికలంగఁగఁ గాలదేవతా
జాలములై యనేకఖగజాలము లీదుచునుండె మాధవా!

మ॥ అట గంగాతటసీమ శ్రీమహితయోగాభ్యాసనిర్వాసితో
త్కటనాదార్భటి మించి చంచలబహిర్ధ్వాంతంబులన్ ముంచి ప్ర
స్ఫుటధానందరసంబుఁ జిల్కుచుఁ జిన్ముద్రాసమున్నిద్రుఁడై
జటివర్యుం డొకఁ డుండుఁ దద్గతమనస్సంతోషియై మాధవా!

శా॥ సారంగంబొకఁ డాకమండలువులో సారంబులన్ గ్రోలఁగా
సారంగంబులు మూఁగి ఝుంకృతిఁ గళాసారంబు రూపింపఁగా
సారంగంబులు డాఁగి జూటమున సంసారంబు సాగింపఁ గా
సారంగుం డెఱుఁగండు యోగి తమసాసారంబునన్ మాధవా! 6

మ॥ అటు సత్యవ్రతనాముఁడై వెలయు పుణ్యాత్ముండు నిత్యంబు సం
కటసంహారు కృపామృతాంచితకటాక్షప్రాభవోదారు నె
న్నుచు కార్యంబుగనుండి యోగహితసంతోషంబు పెంపార నా
తటినీతీరమునందుఁ దానపరసంధ్యన్ వార్చుచో మాధవా! 7

ఉ॥ ఆజపశీలి సాంధ్యసమయార్హవిధు ల్పచరించుచుండ నీ
రేజము లంతలో మొగిడెఁ బ్రీతిఁ దలిర్పఁగ సాఁగెఁ గల్వ లం
భోజహితుండు న స్తగిరిమూఁపుదెస న్దిగుచుండె మింట వి
భ్రాజితమయ్యె మోహనజపాకుసుమారుణకాంతి మాధవా ! 8

ఉ॥ సారససీమలందు మధుసారసమాదృతిఁ జొక్కి మోడ్పుచే
కూరుట నందుఁ జిక్కి పలుకూరటలన్ వెలిపోకఁ దక్కి ఝుం
కారత నిక్కుషట్పదవికారరవంబులు శైవపాద ని
స్సారితపంక్తికంఠగళచారిని నాదము లయ్యె మాధవా ! 9

ఉ॥ పెద్దదియాదివాకరుని బింబములో సగపాలు క్రుంక మే
ల్బుద్ధి మునీంద్రుఁ డర్ఘ్యమిడుపూన్కిని దోసిటనీటి నెత్తి య
ట్లద్దెసఁ బోయఁబోవ మనుజార్హవచస్సుల నందునుండి యా
పద్దశ "రక్ష! రక్ష! " యనువా క్కతిదీనతఁ దోఁచె మాధవా! 10

ఉ॥ దోయిలిపోబడిన్ మిగులఁ దొందరతోడుతనాఁగి డింపి "యే
మీ! యిదియేరివాక్య"మని యేర్పడు వింతగగుర్పుమాటగా
నాయతి పల్కి చూచుకొన నం దొకబిత్తరిచిన్న లేతమీ
"నోయమివర్య!పాహి!" యని యూర్ధ్వముఖంబయి పల్కెమాధవా!

ఉ॥ "ఎట్టిభయంబుసోఁకె? నిను నేగతిఁగాచుట నీదుకోర్కి? యిం
పుట్టిపడన్ హొరంగుమెయి నున్నమనోజ్ఞవు నీకు నొక్కయి
క్కట్టును దోఁచెనే? పసినిగారపుకూనవు నీవుతొట్రిలన్
బుట్టినయాపదన్ దెలుపు ప్రోతు"నన న్జడదారి మాధవా! 12

చ॥ అనవిని మేన్మెఱుంగు చలనాప్తిఁ దళుకుల్కులనీన, మోదమె
చ్చినమది "నేమి నేమనవిఁ జేసెదనయ్య! జలంబులందుఁబు
ట్టినమొద లింతదాఁక నొకఁటేదినగండము కాదుకా దను
క్షణమును గండమయ్యె" నని జాలి వచించెను మీను మాధవా!

చ॥ పగిలినగ్రుడ్లనుండి వెలిఁబడ్డసహోదరులేను వేలువే
లుగఁ, బురిగట్టి తోరణములోయన, మిన్కులచాల్పునాఁగ నొ
త్తగునవరత్నసంఘటితదామములోయనఁగాఁ బ్రవాహరీ
తిగ జలగర్భసీమలను దిర్గితిమంచనె మీను మాధవా! 14

మ॥ కడుసూక్ష్మంబులు మేనులౌట, మది నాఁగాము ల్వివక్షించుచో
ప్పిడయౌట, న్దమిఁ దాఁకుతప్పుటలు సుంతేనెన్నఁగాలేక యే
ర్పడుకౌతూహల ముబ్బఁజేయ బురదల్ బాచిల్ శిలాగ్రంబుల
న్విడపర్వానితిమంచుఁ బల్కె ఝుష మవ్వేదాంతితో మాధవా!

చ॥ ఒకరమ లేకయిద్దరమ? యుంటిమి వేలకువేలు, స్వేచ్ఛను
త్సుకతఁజరించుచోట మముఁజుట్టి గ్రసించెడు పెద్దమీలు నే
రకములజాలో నాచులోకో రమ్మని తత్పరితఃప్రసారతల్
వెకలులమై చరించితిమి వేడుకనంచనె మీను మాధవా! 16

ఉ॥ భూరిఝుషంబు లుర్విడిని బోయెదుత్రోఁ బుడుఁ బాఱెనెట్ట నా
దారి ననేకము ల్వివశతల్ వివృతాస్యములందుజారి యా
హారములయ్యె వానికి, జలాగ్రతలంబుల సంచరింపఁగాఁ
గోర విహంగబాధ వెఱఁగొల్పెననెల్ జలగామి మాధవా! 17

ఉ॥ పైకెగుర న్విహంగములబాధ జలాంతరకర్దమస్థలిల్
గైకొనఁ బెద్దమీలొ ల్మొసలికోటులుఁ దప్పవు, తీరసీమలల్
ప్రాకఁగ జాలరుల్ దఱిమిపట్టుదు రిట్లఁజేతఁ బ్రాణము
ల్పోకుట కెన్నినాళ్ళో? యనె, సాధున కాఝుష మప్డు మాధవా!

చ॥ "తలఁచుకొనంగ నాకడుపు తద్దయు వ్రయ్యఁగఁబడ్డయట్టుతే
కలఁగుమనంబు నోటఁదడికన్పడ దంగిలియూరు మేను మూ
ర్ఛల వివశత్వమూను ఋషిసత్తమ! యేమనివిన్నవింతు నా
బలగముగాథ!" యంచనియె వాలుగ తేఁగినచింత మాధవా!

ఉ॥ "వేలకొలంది యట్లు ప్రభవించినమత్సహజన్మలందఱున్
జాలరిచేత భూరిజలజంతుకదంబముచే విహంగమా
భీలతచే భుజంగకులభీకరవృత్తి నడంగిరయ్యొ! నా
చాలున కేన నిల్చి"తనె జాలి నలందురు మీను మాధవా! 20

చ॥ "భయపడ కేనుప్రోతు ననుబాంధవు లెవ్వరు లేరు కన్పడన్
రయమున మ్రింగఁజూచు పెనురక్కసితండమె కాని, నేఁటికో
నియమివరా! యదృష్టగతి నీపెనుప్రాపు లభించెఁ, గొన్నినా
ళ్లయినను నిర్భయాత్ముఁ డగనాఁడు"డనెన్ జలచేప మాధవా! 21

ఉ॥ "పూనిక వెంటఁ బాఱి పెనుభూతమనందగు పెద్దచేప యొం
తేనలయింప నేఁడు కడతేఱె భవంబనుకొంటి నీదయన్
బ్రాణములన్నియున్ గుదుటఁబడ్డవి తల్లివితండ్రివైన నీ
వే ననుఁ బ్రోయఁబోక భరియింపవె?" యంచనె మీను మాధవా!

ఉ॥ "నీకనులన్ గృపామృతము నింపుగఁ దొణ్కిసలాడుచుంట యె
ట్లా కరుణార్ద్రదృష్టి సమయజ్ఞత నాపయిఁబాఱె నప్డె నా
సోఁకినబాములన్నియును స్రుక్కెఁగాక మనంబు మేను దీ
ప్తాకృతులయ్యె నా"కనియె నాచిఱుబేడిసపిల్ల మాధవా! 23

మ॥ భవదీక్షాబలజాతనూత్నలలితప్రజ్ఞాఢ్యమా నాదుబు
ద్ధివిశేషంబు విలక్షణప్రభల సంధింపంగ నాకీయపూ
ర్వవచోవైభవము ల్లభించె నిఁక ధైర్యంబబ్బె నో సంయమీం
ద్ర! వదాన్యోత్తమ!" యంచు సన్నతిగ నంతన్ వ్రాలె మీ న్మాధవా!

ఉ॥ క్రమ్మఱ లేచి "యల్లదె ముఖమ్మదెసన్ శరణాగతావనా
ఢ్యమ్మగుక్షాత్రతేజము దయాకలితార్ద్రగుణంబు సందులన్
ముమ్మరమై వెలింగెడు నమో! నమ! రక్షణదక్షమైన ప్రా
పిమ్మెయిఁ బ్రాప్తమయ్యె నిఁక నేగభయం"బనె మీను మాధవా!

ఉ॥ లౌకికచింత వీడఁ దగులం బిటఁ గ్రమ్మఱ సోఁకె నంచుఁ జీ
కాకుఁ గొనంగఁబోయెదవొ? కాదది నీసహజం బెఱింగితిన్
నాకును నీకు ధాతృరచనన్ సమకూరె సహానుభూతి నీ
సోఁకల కంతరాయ మనఁబోకు"మనెన్ ఝషమప్డు మాధవా! 26

ఉ॥ ఆకృతిసొంపుఁజూచి సమయజ్ఞవచోవినయంబు నెంచి చి
త్రాకృతి నంతకంతకు మహాద్భుత మాత్మ నెసంగ నిల్చి "య
ప్రాకృతమత్స్యరాజ ఋది, వచ్చె నిటుల్ ననుఁగన్నతండ్రి న
న్నీకరణిన్ గృతార్థత భరింపఁగ" నంచనిమాని మాధవా! 27

ఉ॥ నెట్టన గట్టిభక్తి నెద నీకునమస్కృతిఁజేసి, మీనుతోఁ
"బుట్టకమున్నె నేర్చితివా? పుట్టియె నేర్చితొ ముద్దుమాటలం
గట్టఁగఁజాలు పల్కునుడికారము, నిష్టకు నిందుగాదె నీ
యట్టిరుతోడిపొత్తు ఝషమా!" యనె నాశమశీలి మాధవా! 28

శా॥ అక్షీరోదధి శేషుపాన్పు పయి నొయ్యారంబుగా వ్రాలి నీ
కుక్షింగల్గు సమస్తభూతవితతిన్ గోపాయనం బూను నీ
కక్షుయ్యంబనుచున్ గమండలువునం దారాడ్నృపేంద్రుండు తా
నిక్షేపించిన నెంతసంతసిలితో నీవా యెడన్ మాధవా! 29

ఉ॥ భక్తిఁ బ్రపత్తి నీదయకుఁ బాత్రుఁడు గాఁదగువాని మించునా
సక్తివహించి యిట్లె సరసంపు విలాసమునన్ గ్రహింతు వో
ముక్తినికేతనా! విషయమోచన! సంశ్రితరక్షణక్రియా
సక్తసుధారసప్రసరచారువిలోచన! శ్రీరమాధవా! 30

ఉ॥ అంతట సాంధ్యకృత్యముల నన్నిటిఁదీర్చి నృపర్షిచంద్రుఁ డా
ప్రాంతమునందె యున్నతనయాశ్రమమున్ దరియంగ నేగు న
ల్లంతనె మీను నీర్పుటిక నంతటనిండి వచించెఁ "దండ్రి! నా
కెంతయొ సంభవించె నిఱు కిందు, వెలార్పవె" యంచు మాధవా॥

చ॥ అదివిని యేమిచోద్యమిది యంగుళియంతది యింతలోన ని
ల్లెనుగునె? మద్గురుండు జగదీశ్వరదివ్యవిలాస మౌర! నా
హృది ముదముబ్బసాగె" నని హెచ్చిన భక్త్యనురాగజాతగ
ద్గదిక నెలుంగు తొల్పడఁగ దాని వెలార్చి వచించు మాధవా! 32

ఉ॥ మున్నెపు డిట్టివింత కనమున్ వినమున్ ఝషరాజ! నీశరీ
రోన్నతి నాకపూర్వమయియొప్పె, విచారణఁజేసి చూడఁగా
నిన్నొకమీనమాత్రునిగ నిశ్చయమున్ బొనరింపరాదు నో
కోన్నతిఁగూర్ప వచ్చు భువనోదరమూర్తివిగాని మాధవా! 33

చ॥ అందముగాఁగ నర్ధశశియాకృతులై బహువర్ణకీర్ణదీ
ప్తిం దనరారు మైపొలసుతీరులు బారులుబారులై మెయిన్
గ్రందుగఁ దళ్కులీన నినుఁ గన్గొనఁ గన్నులఁబండువయ్యెఁ జె
న్నందినచేపమిన్న" యని హస్తములన్ గొనె మాని మాధవా! 34

ఉ॥ కమ్మనితేటనీట నొడికమ్మగు లోతు వెడల్పుపాత్ర మ
త్స్యమ్మిడి తత్ప్రచారముల కద్భుతమందుచుఁ గొంతసేపు కం
దమ్ముల మూసి తావకపదమ్ము లచంచలచిత్తవీథి నృ
త్యమ్మొనరింప భవ్యసుఖతానుభవంబున నిల్చి మాధవా! 35

ఉ॥ ముట్టినఁ జిగ్గునో యనెడి ముద్దుల పల్చని లేఁత ఱెక్క లి
ట్టట్టుఁజలింప మించిన నొయారపుతిర్గుడుబోక కెంతయున్
బట్టగు తోక కుంచెవలెఁ బల్మరునున్ వడుపూనియాడ నే
ర్పుట్టిపడన్ జరింతు వహహా ఝషమా!" యనెమాని మాధవా!

ఉ॥ దైవమ! నన్నుఁగన్నదొర! తావకచిత్రచరిత్ర లోకసౌ
ఖ్యావహసత్ఫలంబగుట నాగమముల్ వచియించు స్వామి! ము
ఖ్యావసరంబు సన్నిహితమై చనుదేరఁగఁబోలు నిప్పుడీ
వే వసుధన్ జనించుపని కెత్తుటయున్నె మఱొంట మాధవా! 37

చ॥ అనుచు సమగ్రతన్ హృదయమంతయునిండిననీదు విగ్రహం
బునఁ దగులొందియున్నముని మోడ్పుఁగనుల్ వికసింపఁజేయ నెం
దును భవదీయవిగ్రహమెతోఁచె ఝషంబునుపాత్ర, నీరుఁ, దా
ననియెడు లౌక్యచింత సమయన్ జరితార్థుఁడతండు మాధవా! 38

మ॥ భువనాభిన్నవపుర్విలాసములతో భ్రూమధ్యసంసక్తదృ
ష్టివిశేషుండగు యోగిపుంగవునకున్ శ్రీమంతమై వెల్గు నీ
యవినాభావతఁ దెల్పినావుగద ధ్యానాభ్యాససంప్రాపణీ
యవిభాపుంజమ! భక్తిపుష్పమకరందావేశితా! మాధవా! 39

శా॥ ఆనీభక్తుఁడు తన్మయప్రతిభవాఁడై యెంతసే పట్లు నీ
ధ్యానాసక్తినినిల్చెనో యెఱుఁగఁ డంతన్ "దండ్రి! యీపాత్ర నా
కూనంబై మెసలంగనీయుముగదే యోహ్వాని విశ్రాంతి నెం
దేనిన్ జూపు" మటన్నమీను మొఱ కెంతేత్రుళ్లునన్ మాధవా!

శా॥ ఆదినోక్తులు తాను కన్గొనెడి దివ్యాకారుఁడే పల్కిన
ట్లై "దేవా! యిదెవచ్చితే' ననుచు గాఢాలింగనోద్యుక్తుఁడై
మీఁదన్ గల్గిననీటిపాత్రమును బల్మిన్ గాఁగిలించెన్ రసో
న్మాదుల్ కొంతురె భేదబుద్ధిఁ బరమాత్మా! మోక్షదా మాధవా!

చ॥ క్రమముగ విశ్వరూపమును గైకొనియున్నమునీంద్రుదృష్టి సం
యమనమునొందఁ దార్క్ష్యచరుఁడై పరమాత్మ రమావిలాసి నృ
త్యములఁ బురోగతుండయినయట్లుఁ దలంచి యొకింతదృష్టిని
ల్ప మఱలఁ బ్రాకృతప్రతిభవాఱఁగఁ దేఱె యతండుమాధవా! 42

ఉ॥ ఆయతమైనపాత్రపయి నంతటనిండినమేనితోఁ దను
చ్ఛాయ లపూర్వదీప్తుల దెసల్ వెలింగింపఁగఁ దన్నుఁ జూచున
మ్మాయజలేచరంబుఁగని "మామ్మగదే! తడవయ్యె నింకని
న్నే యెడనుంతు దీర్ఘకయిదే తగు"నంచని మాని మాధవా! 43

ఉ॥ బట్టనుగప్పి పాత్రఁదలపైనిడుకొంచును వాపిఁ జేర్చి స
మ్రాట్టగు లోకమోహను కరంబు మెలంకువమీఱఁ దీసి జే
పెట్టెడు స్వస్తివాక్తతుల భృత్యవిధేయతవెల్గ నీటిలో
నెట్టనడింపె మెత్తపయి నిల్పెడులాగున మాని మాధవా! 44

మ॥ "జనకా! ఆశ్రమసీమ నీశుభకళాసాంగత్యముల్ కొన్ని నా
ళ్లనుభూతంబులుగా నెసంగ భవదీయంబైనచిన్మూర్తికిన్
మనఉత్సాహముగాఁగ సేవలొనరింపన్ వచ్చునంచున్ ముదం
బున నుప్పొంగితి నన్నువీడిచనెదేమో యింతలో మాధవా! 45

శా॥ నాకున్ నీకు విధాతృసంకలన బాంధవ్యంబు చేకూరె నం
చో కళ్యాణగుణా! వచించితివి యానోయంచు నాసాసలన్
రేకుల్వాఱుప్రమోద మందితిని తండ్రీ! దాని కిట్లింతలో
నే కల్గన్ వలెనే విఘాత మహహా! నీచిత్రముల్ మాధవా! 46

శా॥ అయ్యో! పోయితెనీటిలోపలికి రావా! పైకి నీవింతలో
వెయ్యేళ్లైరె బుడగల్ జనించెడిని యూర్మిన్ మున్గినావేమొ నా
కుయ్యిన్ నీవటనాలకించెదవె? యాక్రోత్రెవ్వరో యంచు నీ
కైయ్యేబాధల స్థానికాంబుచరముల్ క్రీఁగొల్పునో మాధవా! 47

ఉ॥ రాజసమున్ దయాగుణము రాజిలు నాముఖసీమనంటి వా
తేజున రక్షణక్షమత దీపితమంటివి చేపకూన! నా
మోజులమోజుదాన! నినుఁ బ్రోచుటమాఱుగఁ జేతులార నీ
యోజ నినున్ ద్యజించితి నయో! యెటులుంటివొ లోన మాధవా!

మ॥ బహుకాలంబుగ నిందులోఁ బెఱిగి ప్రాబల్యంబునున్ జేవ స
న్నహనప్రౌఢిమ స్వేచ్ఛతోఁ దిఱుగు మీనంబుల్ నినుం బట్టునో
కుహనారంభములన్ శఠించి సిలుగుల్ గోరంబులుం గూర్చునో
స్పృహ లేకిందులదింపినాఁడ నిఁకనాకృత్యం బెటో? మాధవా! 49

ఉ॥ నిప్పులబాణముల్ పఱపి నీరము లింకనొనర్తునన్న నా
యప్పువు నీకసౌఖ్యమది, యయ్యో! యెఱుంగక బుద్ధిజాడ్యతన్
ముప్పున నిన్నుడింపి యిట ముచ్చటలాడుచునుంటి నెట్టులే
త్రిప్పుల లోఁ శ్రమంపడెదో? దీనతనన్నుఁ దలంతొ? మాధవా! 50

చ॥ వలవలెఁ జిక్కుమట్లు పెనఁబడ్డలతాదులలోనఁ జిక్కి రా
మెలపు నెఱుంగ కందుల భ్రమించుచునుంటివొ? రాత్రి వయ్యలో
పలికి నదాటునన్ జని యపాయమునొందితొ? మళ్ళి దానియా
వలఁ జనుదేఱ నిమ్మికనుపట్టమి? యేమొనరింతు? మాధవా! 51

ఉ॥ అంతటివాఁడవీవె శరణంచు మదంతికమందుఁ జేఱ వి
భ్రాంతియొనాక, నమ్మకముపాఱినచిత్తముతోడ నంతయో
యింతయొ సేవగాఁగ రచియింతుసహాయమటంచు నాత్మలో
సంతసమయ్యెఁగాని విరసంబగు గర్వమునొంద మాధవా! 52

ఉ॥ కౌఁగిటిలోని జవ్వని యకారణమాయ నడంగె నోటిలో
నేగు గుమంగుమన్ రుచులనీనుపదార్థము జారిపోయెఁ గై
లాగఁగ నందుచుండినఫలంబుల నేఖగమో హరించె నా
హా! గతియేమి? సర్వపరిహాస్యుఁడనైతిఁగదయ్య మాధవా! 53

ఉ॥ త్రాగఁగ లేనిపిల్లివలె దైవమ! నాతగు పాలకుండనున్
బాగుగ బోర్లఁ దోసితిని పైనధికంబగు ఱెచ్చపాటుచే
నీగతి దుష్ప్రలాపముల నీగుచునుంటి నికన్, ప్రగల్భముల్
గాఁగఁ దలంపఁబోకు ముదకంబుల నిన్ గనవత్తు మాధవా!"

చ॥ అని యొకనిశ్చయంబునకు నాజడదారిమనంబు వచ్చుదాఁ
క నితరచింత సుంత పొడకట్టమి నాతఁ డెఱుంగకుండె నో
డ్డునఁ నిలఁబడ్డ మాటయె కదున్ వడి నీరము పొంగిపొంగి కా
ళ్ల నెగసి జానుదఘ్నతఁ జెలంగుట నప్పుడెఱింగె మాధవా! 55

చ॥ రవచినుకైన లేదు వెలిరంగమునుండి ప్రవాహమెద్దియున్
గవిసెడు క్రంత కన్పడదు కారణమేమి? జలంబు పొంగి యి
ట్టివిధమునన్ దరంగముల డెప్పరమై తొణుకాడ నంచు వె
ల్లివిరియు వింత పూన్కి ముదలింపఁగ నాయతిరాజు మాధవా! 56

చ॥ వడి మొలబంటినీట డిగి బాహులసాచుచు బొర్లపాటుగాఁ
బడుచుఁ దటంబుఁ బాదముల బాగుగఁ దన్ని యుసిన్ గ్రహించి పెన్
వడి జలమధ్యసీమకుఁ జనన్ దగుపూనిక నీదసాగె న
క్కడమును కేసి లోన నెమకంగఁ దలంచి తపస్వి మాధవా! 57

చ॥ కరచరణప్రపాతములఁ గల్గిన సంచలనంబుచేత నా
దటిఁగల భేకమీనతతి దవ్వగ సంభ్రమమూనిపాఱ విం
తరయము మీఱ నీదుచుఁ జనంజన నీరములోతుతగ్గి స
త్వరమగుపోక సాగమి వితర్కమునన్ మునిమౌళి మాధవా! 58

ఉ॥ వాపి యగాధవారిపరివర్తితమంచు నెఱుంగుదేను ఆ
ఆపుల నిట్టిసంకులము రావుటచిత్రము దానికంటె నీ
కోపున లోతుతగ్గుట కొకొండును హేతువ తోఁచకుండె నే
నేపగిదిన్ గనంగలనొ యిత్తరి బిత్తరిమీను మాధవా! 59

చ॥ చలమున మాయదారిజలచారమె దేనియుఁ గొత్తమీను రాఁ
గలఁగి ద్రుతప్రచారములఁ గంపముఁగూర్చెనొ నీటి, కిట్టులిం
దుల మెరకౌటకున్ గతముతోఁపదు దీర్ఘకయంతయున్ నిరా
కులమతితోఁ జరించి కనుఁగొందునిజం"బని మౌని మాధవా! 60

చ॥ ఎడనెడఁ గాలుసేతులకు నింతటనంతట సోకుమిట్ట యీ
గడఁ గనుఁగోదలం పెదనుగల్గుట దానిని జుట్టివచ్చుపో
కడ ముని యీదుచో నది ప్రకంపము నొంది మునింగెలోని క
ప్పుడు సుడిగుండముల్ వళులభోరు ప్రచండములయ్యె మాధవా

చ॥ మునిగిన ముక్కుకున్ జలము మ్రోతలతో నడిసీమ కుర్వడిన్
గొని ప్రవహించు వేగమునకున్ జటి తట్టుకొనంగ లేమి నం
దున సుడి వెంట సారెవలెఁ దోఁప భ్రమించుచుఁ దానుమున్గె నా
మునుకనె నిస్పృహత్వమును ముంచుకొనన్ హతచేష్టమాధవా! 62

చ॥ పదపడి కొంతసేపటికి ప్రజ్ఞ క్రమంబుగారాఁ గలంకమా
నెద నిదమిద్ధమం చెఱుఁగనేరని యాతనిచిత్తవీథి నే
తుదమొదలున్ బొసంగని దెదోకథ గందరగోళమై పదిం
బది భ్రమఁగూర్చె వేకువనువర్తిలుస్వప్నమురీతి మాధవా ! 63

ఉ॥ క్రన్నన గన్నులన్ దెఱచి కన్గొన లోకము వస్తుభేదసం
పన్నతఁదక్కి మంచుతెఱ పాటెనరీతిగఁ దోఁచెఁ బుల్గులా
సన్నదివాముఖానిలసుజాతముదంబునఁ గూయుకూఁతలున్
జెన్నటి నాదుగా జెవులఁజేరె మునీంద్రున కప్డు మాధవా! 64

ఉ॥ ప్రాణములైదునున్ గుదుటఁబడ్డకొలంది జటాకలాపముల్
రాణఁదొలంగి చిక్కుగ శిరంబు ముఖం బుర మంసముల్ పరి
త్రాణవిధిన్ బెనంగ మెయి దార్ఢ్యములేమిఁ గ్రియాప్రభాదరి
ద్రాణతచే నచేతనతఁదాల్చు టెఱింగెనువాని మాధవా!॥ 65

మ॥ బలహీనత్వముఁ బాయ నెమ్మదిగఁ సంబాళించుకొంచున్ జటల్
దొలగన్ సర్ది ప్రవర్తితాఖిల మెదన్ దోపంగఁ జుట్టున్ గనుల్
మలయన్ ద్రిప్పి కనుంగొనన్ దెలిసె క్షేమస్థానమై యాయత
స్థలమై నీళులులేనిచోట నటులన్ దానుండుటల్ మాధవా! 66

శా॥ ఔరా! యెంతప్రమాదమయ్యెఁ! దొలిమత్స్యం బెక్కడన్ జిక్కెఁ! గా
సారంబేది? మదాశ్రమంబెచట? నిశ్శక్తింబడన్ హేతువే
దో? రమ్యాకృతులొప్పుగచ్ఛపయి నెట్లోయున్కి? నా నానిరా
శారిన్ బిట్టుకలంచె యోజన లసంప్రాప్తస్పృహన్ మాధవా ! 67

ఉ॥ గచ్చిదికాదు రంగు లొడికంబుగ దిద్దినతోలునాఁ గడున్
ముచ్చట లీనుచున్నయది బుద్ధికి శుష్కముగాక సార్ద్రమై
హెచ్చినచెన్ను మెత్తఁదన మెంతయునున్న నెసంగె నిక్కమౌ!
మచ్చమయానొకో? మదముమాదిరి వాసనవచ్చె మాధవా! 68

మ॥ నిజమేపో! పౌలసుల్ చతుర్దశశివన్నెల్ వాసి శాసించు రూ॥
పుఁజెలంగన్ విరివిన్ మనోహరములై మున్నేఁగనుంగొన్న చి
న్నజలేచారము వృద్ధిఁగొన్నటుల భ్రాంతిన్ గొల్పఁగాసాగె నిం
తజయం బిట్టియదృష్టమున్ గలుగునా? నాకియెడన్ మాధవా! 69

శా॥ పానీయంబులకో దినాంతపవనవ్యాసక్తినో చేరు దీ
కోనేరేను దినంబు నెప్పుడిటఁగన్గో నిట్టియాశ్చర్యమా
మేనున్ దాలిచి యింతదీర్ఘతరమామీనంబు సందేహమే
లా నాటక్కరిసామి నీకళలెకావా మేలుమే ల్మాధవా! 70

ఉ॥ కానిజలేచరంబు కడగండ్లఁగలంచెనో యేమొ? పైకిరా
నీనియనర్థపూబి యలయించెనొకో నినుఁ? గన్నుచల్లఁగా
నేనినుఁగ్రమ్మఱన్ దటిసి నేస్తముపెంపునసేవసేయ లే
నో ననుఁజెందుప్రాప్త మెటులో? యనునారటమయ్యె మాధవా! 71

మ॥ నినునేఁగాంచెదనం చహంకృతిని గోనెర్నీటలంఘించి యా
పెనుగర్వంబు నశింపఁ దుట్టతుది నీవేనన్నుఁగావంగ నీ
యనువై నిల్చితిఁ జెప్పుకోఁదగుర నాయార్తావనత్వంబు నీ
ఘనుప్రాపుండినఁగాక మర్త్యులపనుల్ పెంపొందునే?మాధవా! 72

చ॥ నినుఁగనినంత నీరసము నీరసమైచనె నిండుచేవ మే
నున మనమందు నుత్సుకతనుంగలిగించెను తండ్రి యాజ్ఞయే
మి? నను ననుగ్రహించుకలిమిన్ సెలవి మ్మొనరించువాఁడ నే
ననుటహుళ్లి క్తి నీవయగుదయ్య! యదార్థమెఱుంగ మాధవా! 73

చ॥ అని తటసీమఁజేరి వినయంబునయంబునుఁ దోఁప మోడ్పుకే
ల్దనునుదుటన్ లంగించుకొనితత్పరభక్తిఁ దదేకనిష్ఠనై
కొని ముని వేచియుండఁ బలుకున్ గుహనార్షుషరాజు శర్కరన్
న్నినిచినస్వాదుసత్ఫలము నించురుచుల్ విలసిల్ల మాధవా! 74

మ॥ చవగండంబులఁబాపిఁ నాకిట గడున్ స్వాస్థ్యంబుఁ జేకూర్చినాఁ
డవు సాధూత్తమ! యాచకుండెఱుఁగువాఁడా? దాతసామర్థ్యమున్
సవరింపందగు నింకనొక్కపని కాసారంబు నాయున్కికి
డవునా?చూడుముచూడు మంచనియెమత్స్యం బయ్యెడన్ మాధవా!

శా॥ అయ్యో! నిక్కము! యెంతమందమతి! నౌరా! యింతమాత్రంబునే
నిమ్మై యోజనసేయలేనయితి స్వామీ! స్థానసంకోచతన్
డయ్యెంగల్గెనె! త్వద్దయాభ్యాసనరూఢంబైనయోగప్రభన్
ముయ్యేటన్ నినుడింతు నాయతమటన్ మోదింతురా! మాధవా! 76

మ॥ "మునిచంద్రా! దురపిల్లఁబోకు మిపు డేఁబోవన్ గడున్ముఃఖ్యమౌ
పనియొండున్నధిస ప్తమంబగుదినప్రారంభమందెప్డు డెం
దును గన్గోని మహాజలప్రళయ మెంతో క్రూరతన్ రేఁగు నీ
కను వౌనావయొకండు వచ్చు"నని మత్స్యంబేగ నో మాధవా! 77

చ॥ అని చనుచున్నమత్స్యమునయందె తగుల్కొనియున్నచూడ్కి న
మ్మ్ముని కితరస్పృహల్ సనియె ముం దిఁకనేమిమహాద్భుతంబు సే
యునో కొ జలేచరప్రభలనున్న పరాత్పరుఁ డేనుఁ దానిఁగ
న్గొనక త్యజింపనీస్థలము కోల్లకునే ననెమౌని మాధవా! 78

మ॥ కడు వైశాల్య మెసంగుచోటమరెనన్ గాఢప్రమోదంబొ? దాఁ
గడఁకన్ ముం దొనరింపఁబోవుపనికిన్ గాఁబట్టియో మీన మ
ప్పుడు గాలిన్ బఱపౌపొగోయనఁగఁ బెంపుంబొంది కన్పట్టె ము
బ్బడి ముక్కాఱుగ నాయతంబగు తనువ్యాప్తిన్ బ్రభన్ మాధవా॥

ఉ॥ ఆయత తాళదీర్ఘమయి యప్పుడ తోఁచెను ముట్టెమీద ము
న్వాయినెసంగు నాయుధమువంటి దృఢంబగుకోఱయొండు మే
లై యిఱువంక వంకకొన నంచితమౌ విలువంపురీతి నిం
డై యమరెన్ బలప్రథితమౌపెనువాలము తీవి మాధవా! 80

చ॥ అది తిమియో తిమింగిలమొ? అట్టిదియిట్టిదనాఁగ శక్యమే?
యెదిరి తిమింగిలంగిలము లేనియు రావెఱపూని మూలలం
దొదిగెడు దానిధాటి కెదురొడ్డెడుసత్త్వము కానరాదు ప
న్నిదమునకైన నెట్టిపెనునీరధిలోపలనైన మాధవా! 81

చ॥ తెరచిననోటి కెట్టిపెనుదీవులు నుంద్రములంత లన్న నా
విరివి యొకింతయర్ధమగు వీకున నీరముతోడ నోటిలోఁ
జొరినతిమింగిలంబు లతిచోద్యముగా సెలవుల్ త్యజించి యు
ష్ఫరమున కేగెడిన్ వెడలఁబాఱెడునీరముతోడ మాధవా! 82

ఉ॥ చెంపలనున్న రంధ్రములఁ జిమ్మఁ బయస్సులతోడ జంతువుల్
ముంపునఁ దీవ్రమౌనుసిని బోయి వియత్తలమందు రిక్కలన్
బెంపఱడాగఁగావలయు భీతిలి కానియెడన్ జలంబుపెన్
దుంపురులన్ గనంబడవె తోయముజల్లుగ్రాల మాధవా! 83

ఉ॥ చిమ్మనక్రోవులో యనఁగఁ జెంతలరంధ్రము లుప్పరంబుపైఁ
జిమ్మినవారి తుంపురులఁజిల్లక మింటికిమంటి కాపుకం
బమ్ములపోల్కి లావులప్రభల్ వెలయన్ విలసిల్లుఁగొంతసే
పమ్మొయిఁ బైన వారిదములై యుదకంబుల గ్రాలు మాధవా! 84

ఉ॥ మింటికిఁబాఱునీరములు మేఘపథంబును దాఁటిపోయి యా
వెంట ఘనీభవింపఁ బృథివిన్ బవనాహతి వర్షరూపమై
జంటలుజంటలై పడిన క్షారవిమిశ్రితమీనఖండముల్
పంటపొలంబులై తనరెఁ బత్తుల కవ్వలభూమి మాధవా! 85

ఉ॥ వారి యవారితం బటులుపాఱురొదన్ భువనంబుఘూర్ణిలెన్
బోరనమూర్ఛలెన్ దెలివిపోవుట జీవములెల్ల మేఘసం
చారము మింటఁ దోరమయిసాఁగెఁ దదుద్గతవాయుసంహతిన్
దీఱునొకో జగంబు లగతిన్ బడి నేఁ డనిపించె మాధవా! 36

ఉ॥ వేడుక వాల మింతఝళిపించినఁ గొండలవంటిరూపులన్
దోడన వారిఖండములు ద్యోపథచక్రమణంబొనర్చి వే
దాడుల ధారలై కురియుఁ దజ్జలపాతవిశేషతీవ్రతన్
బాడయి లంక లంబునిధిపంకములోఁ గలియంగ మాధవా! 87

ఉ॥ అంబుధిలోమునింగి తనయాటల "హు" మ్మనుమాత్ర వారి యు
గ్రంబుగఁబొంగి కొండలనఁగాఁ దనమట్టుమిారిలేచు, నీ
రంబుల నున్నబాడబము రౌద్రత రేఁగినచందమాచు, నా
యంబుచరంబురోష మెగయన్ మఱియెట్లగునొక్కొ? మాధవా!

ఉ॥ అచ్చట సోమకుండు సలిలాంతరనిర్మితసౌధపాళి సౌ
ఖ్యోచ్ఛదశన్ జెలంగుచు నయోగ్యతమీఱ విరించియొద్దఁదా
మ్రుచ్చిలికొన్న వేదములు ముచ్చటదీఱఁ బఠింపఁ గౌతుకం
బెచ్చుటఁ దత్క్రియాచరణ మేడ్తెరఁగూర్చదొడంగె మాధవా! 98

శా॥ ఆలో వేగరు లార్తిమైఁ దఱిసి జోహార్బల్కి దేవా! యెవం
డేలోకంబున విన్నకన్నయదిగా దీనాఁటివిడ్డూర మా
భీలప్రౌఢిఁ జనించె సప్తజలధుల్ వేగంబ సప్తాద్రులన్
దూలప్రక్రియఁ బెల్లగించుతెఱఁగై త్రోపాడునాన్ మాధవా! 90

చ॥ జలధులకున్ గులాద్రులకుఁ జాలఁ జెలంగెడి యంతరంబు మీ
కలతఁద్యజించి యెద్ది యెటఁగాంచితి రయ్యది యున్నయట్లుగాఁ
బలుకుఁ డటన్న సోమకునిబంటులు ప్రాంజలులై మహేంద్ర! యే
పలుకులఁదెల్పఁగాఁగలము వర్తిలు ఘోర మటంచు మాధవా! 91

ఉ॥ ఆరుదినంబులయ్యె నొకయంబుచరంబు హిమాద్రిమించు వి
స్తారవపుర్విలాసమునుదాల్చి విహారమొనర్పసాగె ము
న్నీరమునందు దూరమున నిల్చి భయంపడి పాఱఁగాని వా
శ్చారములెట్టివే నెదురఁజాల వటంచనిరడ్డు మాధవా! 92

ఉ॥ “నీలిగి యావులించినను నిక్కముగాఁగఁ గులాద్రులేటికిన్
జాలినయంతనోరు, పెలుచన్ బెనువాలము సంచలించునా
భీలతకున్ వసుంధరయు విశ్వములోనిగ్రహంబు లల్లక
ల్లోలమునొందున ట్లతిబలుండు గ్రమించు” ననంగ మాధవా! 93

చ॥ తఱిమెడుదానిధాటికి యదాయదలై తగుఁగాదునాఁక పల్
దెఱఁగులఁ బాఱుమీలు జలధిన్విడి మీఁదికి దూఁకుచుండు నా
తెఱఁ గనలాచలప్రళయదీప్తి ద్రవీకృతభూరిలోహముల్
తఱుచయి రేఁగుభాతి భయదక్రియఁ గన్పడు”నన్న మాధవా! 94

మ॥ “అదియేచిత్రమొ దైత్యదానవరహస్యావాసముల్ ప్రౌఢిమీ
రుదఱిన్మాత్రమె సంచరించునది తద్రోషంబు నోపంగ లే
క దెసల్ పట్టిరి పోటుబంట్లయిన రక్షశ్శ్రేష్ఠులో సామి! యీ
యుదధిన్నిల్చిన దీపురంబె యిటకెడ్డోవచ్చు”నాన్ మాధవా! 95

ఉ॥ తొందరలేదు పొండు సయిదోడులఁగూర్పుడు బందుకట్లనం
దందు సమర్థరీతి వివిధాస్త్రసమేతముగాఁగ మేలుసి
బ్బందుల నిల్పుఁ డీకెలను బాకుల లంగరుపల్గు లేటియి
బ్బందియు రానియట్లు పడవల్ సమకూర్పు”డటంచు మాధవా! 96

చ॥ “విసురుడుకోలలుఁ గొఱత్రవేట్లు బరుల్ గొఱముట్లుఁ బన్నియు
న్నసకలయుద్ధనౌకల రణస్థిరతన్ హవణించి సిద్ధమై
యెసఁగుఁడు నేనిదే తగినయేడ్తెర వచ్చెద చూత మెంతఁగాఁ
బసగలదోజలేచరము వైళమపొం”డని పల్కె మాధవా! 97

ఉ॥ ముదలగ్రహించి దానవచమూపతులందఱు ధైర్యసాహసో
న్నతులు ప్రసిద్ధనౌకల నమందగతిన్ దెఱలించి వారిధిన్
బహులుశతంబులై తనరఁ బన్నిరివ్యూహము లంతసోమకుం
డుఁ దఱలివచ్చె వేట యదనుంగనిసాగెడికోర్కె మాధవా! 98

శా॥ ఆనాఁ డద్దమరేయి నద్దఱిని రాజర్షిప్రధానుండు యో
గానందాబ్ధితరంగడోలికల నుయ్యాలూగుచుండన్ మునీం
ద్రానేకాకలితంబుఁ జోదితమునై యచ్చోటి కేతెంచె హాం
సీనృత్యంబుల గొప్పనావ సుతనుశ్రీలొప్పఁగా మాధవా! 99

వృ॥ ఓడపైకి రావోయి! రాజర్షీ!
నేఁడు వార్ధి హవణించిపొంగెడున్
జూడు మేఘములు చుట్టి మింటిపై
గూడుఁగట్టె ననుకూయి మాధవా! 100

చ॥ చెవులఁబడంగ దానికి విశేషముగాఁ గనిపెట్టియున్న యో
గివరుఁడు కన్నులన్ దెఱచి కిల్బిషహారుల సర్వయాగిక
ప్రవరుల గౌతమాత్రిముఖభవ్యయతీంద్రులఁ గాంచి మించున
త్సవమున ప్రొక్కి యెక్కె గతసంభ్రమతన్ గలమందుమా॥

గే॥ ఆరేయి వేఁగునెడ క్షీరాబ్ధిభంగముల హోరంతకంతకును దోరమై
ఘోరానిలంబు లతిచారాప్తిఁ ద్రోపులిడ సారాంబుదంబులిలధారలై
నీరమ్ములన్ గురియ దీరంబుపొర్లఁబడిఁ వారాకరం బెగసి యూరులన్
బూరించెఁ జెట్లులవిదారించె గట్లపయిఁ బేరంబువాఱెవడి మాధవా

వృ॥ చిమ్మచీఁకటి ఫెళ్ళఫెళార్భటి జెదరు మెఱుపులు పొదలఁగన్
గ్రమ్మువారిధి కాఱుశీతము గదురయుమాటునఁ జెలఁగుటన్
బమ్మెరన్పడుభూమి కొండలపయిపక్షములను వదలి నీ
రమ్మునుంచె సమస్తమున్రుచిరము వెఱుగుగతి మాధవా! 103

ఉ॥ కాదన కోహటించుతమకంబునఁ బన్నిన సోమకేంద్రుఁడా
కాదళమెల్ల యుప్పెనఁ జికాకయి యొండొరుఁదాఁకి రాళ్లపై
ఛేదిలి యాయుధంబులును వీరనికాయముతోడ వార్ధిలో
నేదెఁబ్రవాతవేగమున నింతయుఁద్రిక్కకయుండ మాధవా! 104

ఉ॥ కోరలుచన్నపాముపలెఁ గొండొకయోజనఁదక్కి సోమ
కుం డారజనీసమానదివమందు దెసల్ గనరామి మాయచేఁ
దోరపువెల్గుఁగూర్పఁ నటదోఁచె మహార్ఘుపరాజు పోరిఁకన్
దీరదటంచు మత్స్యముగతిన్ దనువూని యతం డుమాధవా! 105

చ॥ కలియఁబడంగ "నోరి! తమకంబున వేదచతుష్టయంబుఁ బ్రము
చ్చిలుటను కొంటివో బ్రతుకుచింతయెయున్న జితోస్మియంచు నా
తొలిపలుకుంగముల్ వినతితోడుత వేధకొసంగుకాని-చో
నిలువుముదిట్టవై యడఁతు నిన్నిపుడంటివి కాదె మాధవా! ॥ 106

చ। మునుపె ప్రచండవాతమున మ్రోతలరేఁగుసముద్ర మింకనుఁ
ఘనపథమంట గెల్పుతమకంబులఁ బోరినవెన్క వానిజీ
వనమును జీవనంబునకు వ్యాసమొనర్చి తదీయగుప్తవే
దనికరముఁ మునీంద్రులకుఁ దాల్మినొసంగితిగాదె మాధవా॥ 107

మ॥ ఇదిపౌరాణికగాథ మత్స్యమునకౌనే యిట్లుకావించు టు
త్తదిదైత్యుల్ దివిజుల్ శరించుట జలాంతర్గాముతౌనావలన్
గదనంబున్ బొనరింప నీవటఁబనిన్గల్పించుకొంచేగి యు
న్మదదైత్యాంత మొనర్చితంద్రుడు నిజమేమార్గంబొకో మాధవా! 10

శ్రీ మాధవశతక కదంబము.

తృతీయోపాయనము.

ప్రతిపద్య ప్రత్యేక రాగగర్భిత చౌషష్టికము,

శ్రీల సమృద్ధమై బహుళసేవకసంభరణైకదక్షమై
క్రాలుధరాపురంధ్రి సురకల్పతరుప్రథమించి సాక నా
మేలునఁ దృప్తినొంద కపమృత్యువుఁ గోరినయట్లు పెక్కుచం
దాల శరింత్రు దుర్జనులు తద్దయుమూర్ఖతఁజిక్కి మాధవా! 1

ఉ॥ హృద్యవసంతకాలమధురీకృతకౌసుమగంధపూర్ణ సం
పద్యుతగంధవాహబహుమానితకేకిపికాదిరావగా
ద్గద్యముతోఁప నీ భజనఁ గల్పనఁ జేసెదఁ జిత్తగింపు మీ
పద్య మొకొక్కరాగమున వర్తిలు భక్తిరసంబు మాధవా! 2

ఉ॥ కన్నడఁ జేయుదేల? కడగండ్లనలందురి తేటలేక భూ
మి న్నరు లంతకంతకు భ్రమించుచు దుష్కృతు లాచరింపఁగా?
సన్నపుచెట్టె వంగనిది శక్యమె ప్రానగునాఁడువంప? నీ
పున్నెము తేఁపుతేఁపనుచుఁ బ్రొద్దులఁ బుచ్చక రమ్ము మాధవా।

మ॥ సురటీ బ్రాంది యటం చనేకవిధవస్తుద్రావకంబు ల్వసుం
ధరఁ గల్పించితివేల? కామముఖవిన్యాసంబులే మూఢులా
నరుల న్మత్తున ముంచుచుండఁ గనవే నాస్వామి ? గోర్చుట్టుపై
భరమా రోకఁటిపోటు చందమగుచు న్వర్తిల్లెడి న్మాధవా!

చ॥ బహుళరుచు ల్వెలార్చునొకపాకపుటుండకుఁ జీమలట్లు నీ
గృహమున నున్నగోళముల గిల్లుచునుంటిమి గ్రాసవాంఛ; స
న్నహానముమీఱ నెంతదినిన న్దలుగొందనిసత్సమృద్ధిఁ ద
ద్విహారణమిచ్చు నీదయకు విస్మయమయ్యెడు శ్రీరమాధవా!

ఉ॥ అక్రమము ల్హరింప సుజనావళిఁగావఁ బరాక్రమంబు ని
ర్వక్రకృపార్ద్రదృష్టియును వర్తిల నిందిరఁగూడి తార్క్ష్యుపైఁ
జక్రము శంఖము న్గదయు శార్ఙ్గముఁ జేతులఁదాల్చి నాదనా
మక్రియ నెంచఁదోఁచు పరమప్రభు నిన్నుఁ దలంతు మాధవా! 6

మ॥ త్రిజగన్మోహనమై కృపానిలయమై తేజోదురీక్ష్యంబునై
భజనీయంబయి దుష్టశిక్షణకళాప్రౌఢంబునై సర్వతో
విజయాఢ్యంబయి సర్వశక్తిమయమై వెల్గొందు నీ యాకృతి
న్నిజమా భక్తి స్మరింతు లోపముల మన్నింపంగదే మాధవా! 7

శా॥ తోడీవేయనినమ్మి సర్వమును నీతోఁ దెల్పఁగాఁబూనితి
న్నేఁడీపృథ్వి నిఁకొక్కఁడెవ్వఁడు మొఱాలింపంగ రక్షింప నా
వాఁడంచు న్ననుఁగన్నవాఁడనుచు సంబంధంబుఁగల్పించి ని
న్వేఁడ న్బాడఁగ నిచ్చకంబనక రావే సత్కృప న్మాధవా! 8

ఉ॥ మాటకుమాటకు న్మధురిమన్గురిపించు త్వదంకితంబులా
పాటలఁ దాళము ల్బహుళభంగుల మద్దెలధింధిమిధ్వను
ల్పాటిలఁ జొక్కి మూయుకనుల న్హృదిఁ దోఁచెడునీవిలాసనా
నాటకురంజిలె న్మన సనంతజగన్నటనాఢ్య! మాధవా! 9

మ॥ కవయ న్మాఁగెడుపైత్యరోగముల కాంతు న్గొల్పు నానందభై
రవి యల్లే మనసెల్లముంచుకొను విభ్రాంతు ల్భవన్నామసం
స్తవమూన న్జనునంచు నమ్మి దినము న్గావింతు నీపూజల
న్భవదవ్యాజకృపాకటాక్షతతి నింప న్రాఁగదే మాధవా! 10

మ॥ అర శేగుప్తిని ద్రవ్యము న్నిలవసేయ న్లోభులై యొండ్లకీ
యరు తాము న్భుజియింప రంత్యమునఁ దోడై వచ్చునే యానిధు
ల్ధరఁ దాఁజేసిన పుణ్యలేశమునఁగాదా భావిసౌఖ్యంబు చే
కురు! మానేరమినోర్చి దిద్దఁగదె వైకుంఠాధిపా! మాధవా! 11

శా॥ కళ్యాణి స్వరలక్ష్మి నాత్మహృదయాగ్రస్థాయినిన్జేసి సా
కల్యశ్రీసుఖసంపదాప్తిని జగత్కళ్యాణము ల్కూర్చువా
త్సల్యం బేమనిసన్నుతింతు జగధీశా! భక్తిమచ్చిత్తనై
ర్మల్యంబుం దయసేయుమయ్య కరుణన్మాకెప్పుడు న్మాధవా! 12

చ॥ మలహారమై విభూతిమయమై ఘనశాశ్వతసౌఖ్యదానవృ
త్తులఁ గడుదక్షమై జగతిఁ దోఁచుభవత్కరుణారసార్ద్రదృ
ష్టులకు జోహారులయ్య! యెపుడు న్మము నీదయ పోలి ప్రోచునీ
లలితతరానురాగబహుళప్రభకు న్నతులిత్తు మాధవా! 13

చ॥ కలఁకలుదేఱుచిత్తమున గాఢతరంబగుభక్తి నుక్తి జో
బ్బిలహరి! పాపనిర్హరణవీర్య! సమస్తసుఖప్రదానకో
మలహృదయాంతరంగ! యని మాటికి గానమొనర్తు నీయశో
విలసనము ల్ప్రపంచబహువీథుల కెక్కి చరింప మాధవా! 14

శా॥ బంధన్యాసివినీవ భాస్కరకరప్రధ్వస్తనీహారమ
ట్లంధత్వంబిడు సర్వబంధముల మాయంజేయుఁ ద్వత్పాదసం
బంధంబౌవరభక్తి, దివ్యనటన న్వర్తించు నీభావస
ద్గంధామోదమెకాదె మాచెఱల రక్షల్గొల్పుట ల్మాధవా! 15

శా॥ 'ఆపద్బాంధవ! సంశ్రితావనదయావ్యాపార!' యం చెందరో
భూపాలాగ్రణులే వినమ్రులగుచు న్బూజింత్రు నిన్నెప్డు డా
శాపానుగ్రహదక్షులైన మునులున్నాప్తోక్తి నిన్నెంతు; రా
శాపాశోపహతస్వభావులరు హెచ్చా! మాదృశు ల్మాధవా! 16

చ॥ గజముల మధ్యమావతికిఁ గష్టముకల్గునె? లెక్కకెక్కుడౌ
ప్రజలమటంచు రా భయమువాఱునె నీహృదయంబునందు? వె
న్నుఁజఱచి యెట్టివారల ననుగ్రహదృష్టి భయంబుఁదీర్చునీ
కు జడుప! నమ్మఁజాలఁ గనుఁగోదయసేయఁగదయ్య! మాధవా

ఉ॥ ప్రౌఢవరాళి ఫుల్లమకరందసమన్వితపంకజంబుల
న్గాఢతరాభిలాష నెమకన్జనువైఖరి భక్తిగంధసం
రూఢశ్రితాంతరంగజలరుట్తతిఁ బర్వులువాఱు దీవట
న్బాఢమనీషు లెన్నుకొనువార్తల నమ్మి నుతింతు మాధవా! 18

శా॥ కాలం బేగడపంగఁజాలుదునె నీకారుణ్యమే లేనిచో
నీలీల న్సుఖవృద్ధి సంతతముదం బీయంగ? నోయయ్య! నీ
జాలప్రాభవమో? మదీయజడతాసంప్రాప్తమో? తాక్ష్య వా
ర్తాలగ్నంబగుబుద్ధిచే మఱతు నీతత్త్వంబు నోమాధవా! 19

ఉ॥ రోయకమాఱు గుప్పలకుఁ గ్రోధములన్గనియుంగఁబోక న
త్యాయతమా కృపాగరిమ నారయుచుండెదు చంటిబిడ్డపై
మాయికిఁ గల్గుప్రేమ పయిమాటసుమీ భవదీయప్రేమ! నీ
కేయొక మాఱుసేఁత రచియింపఁగలేముగదయ్య! మాధవా! 20

చ॥ మునుకొని శంకరాభరణముల్కడుఁబూన్కినొనర్చి దుష్టవ
ర్తనులనడంచి లోకముహితంబొనఁగూర్చెద వెంతప్రేమయో
మనమున నీకుమాపయి! శ్రమంబొకటెంచవు చక్కనయ్య! ని
న్ననుకొననైనఁ జాల మహహా! కృతివిస్మరణంబు మాధవా! 21

మ॥ కనకాంభోజముల న్మణుల్పొదివి శృంగారంబురంగారఁ జె
క్కినహారంబు మనంబునన్దలఁచి యాక్రేవ న్నిను న్మానసా
క్షినిరీక్షించి శరీరమందుఁ బులకల్చెన్నొంద యోగ్యంబటం
చును నీకంఠమలంకరింతుఁ గళతేజుల్వాఱ నోమాధవా! 22

శా॥ పాలన్ద్రావెదొ! పాదమున్దినెదవో! పన్నుండెదో! యాటల
న్దేలంబోయెదొ మల్లరంగములకుద్రేకించెదో! బిడ్డల
న్లాలింతో! మరులీలలన్మనిఁగెదో! నాతండ్రి! లోకంబన
న్గేళీరంగమనీకుఁ బాలువలభుల్నీకీరితుల్మాధవా! 23

ఉ॥ సారవిహీనసంసరణసాగరదుర్వాతి శక్తిమాయ సా
వేరికినైన మోక్షమగు టెంతయు నిక్కము; యొత్తుబడ్డపు
ట్గోరగిలంగఁ దక్కినవి యూఱక ముక్కలఁగాళ్ళఁదన్ని చే
కూరుచు నారకప్రబలఘోరపరంపరలెల్ల మాధవా! 24

ఉ॥ వేకువయందుఁ బ్రాహ్ణమున వీలగుచుం గుతుపంబులందు నెం
దాఁకలిఁదీర్చు హాయినిడిదాహమడంచెదు తావకీనసు
శ్లోకమునాకు, కాఫిఁగొని లోకము మించుచలాకినొందు న
ట్లోకమలాపతీ! హృది మహోత్సుకతన్వెలయింపు మాధవా! 25

ఉ॥ లోకముఖారిరంసువులలోఁ గడుదిట్టవుగాఁగఁదోఁచు నీ
ఏకడలేనిసృష్టి నెసఁగించుచునుండుట; నింటిచాలెగా
కేకళలబ్బు సంతతుల? కింతటనంతటనైనఁ దృప్తి నీ
కే కనుపట్టకున్న నిఁక నెవ్వరి నేమనవచ్చు? మాధవా! 26

శా॥ ఆభోగీంద్రముపైనఁ బ్రాలి గళమం దంసంబున న్మేన నే
శోభాపాదకమొక్కొ వానినె తమిన్జుట్టించుకొన్నాఁడ వా
లాభాలాభవివేక మేమెఱుఁగ మోలావణ్యసీమా! శ్రితు
ల్రాభీతిల్లుటకొక్కొ? సోదరులకు న్రాఁతాపులే? మాధవా! 27

ఉ॥ ఆశ్రితచక్రవాకహృదయజ్ఞ! మనోహర భానురూప! నీ
యాశ్రమముల్గదా దివి ననంతమమేయమునైన సంఖ్యతోఁ
బ్రశ్రితరూఢిఁ దేలెడి ప్రపంచము? లన్నిఁటి నిట్లుసాక నీ
కేశ్రమసోఁకదే? కిటుకదేమి వచింపవెమాకు మాధవా! 28

ఉ॥ అధ్వగులై త్వదాశ్రితు లహర్నిశలు న్నినుఁబాడిపాడి హం
సధ్వని నాలకింపఁ గడుమక్కువ యోగసమాధిఁ బూని రో
యధ్వరరూప! మానసమునందయిన న్వెలయింపవయ్య! యా
సాధ్వభిలాషతీఱ సరసంబగువాగమృతంబు మాధవా! 29

ఉ॥ నీదర్బారున మంత్రులెవ్వరో? ప్రధానిత్వంబునం దెవ్వరో?
జోదు సైన్యపతు ల్భటాలములును న్సారాళి యెవ్వారల
యేదిక్కేమనో నీమరచ్చ? విషయంబేదో మహాచర్చకు
న్నాదైన్యంబునడంప నెవ్వరిని బంపంబూనెదో? మాధవా? 30

చ॥ నిరతము లోకసంభరణనిష్ఠల లోలతనుండు నీవు నీ
స్ఫురతపమూనుమానవులఁ జూచిన సిగ్గిలు దేమి? కానిచో
గురుతరవిఘ్నము ల్మొదటఁ గొల్పఁగ నేటికి? చేతఁగాక పె
న్బుఱగున లొంగనేలతుది? పాశహనామ! వదాన్య! మాధవా! 31

ఉ॥ చేకొనియారభించినది చేయక మూలల ముక్కుమూసి యేఁ
లాకొఱమాలఁ? గార్యఫలమం దభిలాషఁ ద్యజించి మీవిధిఁ
గైకొన మేలటంచుఁ దొలిఁ గల్పనఁ జేసెదెవిఘ్న? మాఁగక
ట్లే కడుదీక్షనిల్చినఁ గడింది దయ న్వరమిత్తె? మాధవా!॥ 32

ఉ॥ రాగమె ముక్తిదారి జనరంజని నీకలరూపుఁ జూపువి
ద్యాగతి, సర్వసౌఖ్యపరమావధి, యెట్లన? గానవిద్యలో
రాగము, లోకవృత్తిననురాగమెగాక సరాగ మైహికా
మోగముల న్విరాగ మభియోగపరాగము భక్తి మాధవా! 33

శా॥ దేశాక్షీణజనానురాగముల నెందే మక్కువన్జిక్కి స
ర్వేశా! నాస్థితి విస్మరించెదవా? తండ్రీ! నీవె యిట్లేమటి
న్బాశాబద్ధుడనైననాకు లభియింపంబోవునే ముక్తి నా
యాశాంకూరము వృద్ధినొంది ఫలమీయన్నాగునే! మాధవా! 34

ఉ॥ పున్నాగంబుల దండలల్లుకొని నిన్బూజింతునో? కేళికై
పున్నాగంబుల నిన్నునిల్పి దెసలంబోనిచ్చి యాడింతునో?
పున్నాగోరుదళాక్ష! యంచు దినముం బూజించి కీర్తింతునో?
పున్నాగప్రభువర్య! నీకయినయింపు న్దెల్పవే! మాధవా!॥ 35

శా॥ చేరంబాటి "ప్రసీదమే భువనవాసీ! సత్కృపారాశి!" య
న్వారి న్ఘోరములెల్లఁబాపి కరుణ న్బాలింతువో దేవగాం
ధారేయు ల్సమకూర్చు కష్టముల కంతంబు బ్రసాదించి యీ
వే రాజ్యంబు సుఖంబుఁ బాండవుల కోయీ? పూర్వమోమాధవా!

ఉ॥ ఝుంకారధ్వనితోడ బంభరము లబ్జస్వాదుమద్యంబు నా
తంకంబు ల్కొన కారగించుక్రియ స్వాతంత్ర్యంబు నిండార నీ
యోంకారధ్వనితోడవచ్చి శ్రితభక్త్యుత్ఫుల్లచిత్తాబ్జపీ
రాంకస్వైరవిహార మూనఁగదె స్వాస్థ్యప్రశాంతితో మాధవా! 37

శా॥ ఆ సావేరిడియంగఁబోక సెలలేయన్నాగు హృద్భూమి నె
న్నోసారు ల్మొదలంటఁబోమెనని యేనూహించిన న్జిక్కకే
మోసుల్వాఱుచు తేకులెత్తుకొని యుబ్బన్జూపుఁ దండ్రీ! తదా
యాసం బెట్టుకథావశేషమగునయ్యా! తెల్పుమో మాధవా! 38

శా॥ శాతఘ్నిస్వన మిచ్చగించెదవా? ఝుంఝూటీధ్వని న్మెత్తు వా
కో? తీర్థాధిపుహారోరుఁ గోరుకొను దాకో? విశ్వరూపంబుచే
నేత్రద్రోదసినిండునీకుఁ దగులానే భృంగరాణ్ముఖ్య సం
జాతోక్తు ల్నినుఁదేర్పఁజాలుస్వరవిస్తారం బెదో? మాధవా! 39

ఉ॥ గాళికె భావిసూచనను గల్పనఁ జేసితి మానవుండు నీ
పాళెమునందు మేటియగువాఁ డయిన క్షణమందు వచ్చు నే
ష్టాళెముఁ బొల్పలేఁ డిదియె పో భవదుజ్జ్వలసృష్టిరీతి, యే
తాళమొ యెట్టిరాగమొ? ప్రతార్ణముల్గ గునయ్యా! మాధవా! 40

శా॥ ఔదార్యంబున కున్కిపట్టయిననీహార్యక్షువక్షంబున
న్జేదోఁజెచు వసించుమాజనని శ్రీసింహాద్రిమధ్యాదయా
ప్రాదుర్భూతవిశేషసంపదలు భూభాగంబుల న్నిండుటం
గాదే మాకుఁ గొఱంతలేని సుఖము ల్కామప్రదా! మాధవా! 41

శా॥ ఆవాచస్పతియైన నీబహుళమాయాసర్గము ల్తేటగా
భావింప న్వచియింపలేఁడనినఁ దత్ప్రస్తావము ల్మాక? సృ
ష్టివైచిత్ర్యములం దనంతకళల న్శృంగారముల్చిల్కు నీ
ఠీవు ల్కాంచి ముదంబుపెల్లెగయుతుష్టి న్గొల్చెద న్మాధవా! 42

చ॥ భవదభిమాన మిం దమృతవాహినిగాఁ బ్రవహింపఁగాదె మా
నవహృదయావివేకకలనాజనితాఖిలచిత్తఘాతము
ల్పవరణఁజెంది నూత్నజవసత్వముల న్వికసించుచుండు ను
త్సవములఁ దద్భవంబులు విశాలదయాహృదయాఢ్య! మాధవా !

చ॥ అన యిటు లంత మిం దనుటకందక పాఱెడుకాల తీవ్రవా
హిని నడిసీమ నీకు క్షణమేనియుఁగాని యొకింతలోనె పు
ట్టి నెగడి తీఱువారలు కడిందిముదంబిడుసృష్టిఁ దుష్టిమైఁ
దనియక దాని మాయయనితారుట దుర్గతిగాదె మాధవా! 44

చ॥ అమృతతరంగిణు ల్భవదపాంగముల న్జనియించి స్వప్రవా
హముల ననంతలోకనిచయంబులపైఁ బరగించి నేత్రప
ర్వములుగ సర్వసౌఖ్యపరిపక్వదశాఢ్యులఁగా నొనర్చు న్గా
ర! మిగులు దీనికంటె నితరంబులఁగల్గునె మాకు మాధవా! 45

ఉ॥ పుట్టుటదేనికో? తఱలిపోవుటదేనికొ? తత్ప్రసంగము
ల్పట్టవుమాకు నిత్యసుఖవర్ధక సృష్టికళావిచిత్రము
ల్గట్టిముదంబుఁగూర్చి తమకంబుల తేఁపుచునుండఁ జిన్మయి
న్నట్టువఁజూపునీప్రకృతినర్తన మేల్తగుతాట మాధవా! 46

ఇవసంఛాదన దీర్ఘరాత్రివశమై యెన్నాళ్ళకెన్నాళ్ళకో
రవితోఁపన్గలదేశమధ్యమునఁ దద్రమ్యత్వము న్జూడకే
రవిఃహోమచ్చల దుర్భిణిన్బఱపి పాఱన్జూచువాఁడట్టు లు
త్సవకృత్సత్సృష్టిని వీడి భోగి పరచింతన్ప్రక్కునే? మాధవా! 47

మ॥ బహుపంథల్కలవండ్రు నిన్నుఁగలియ న్భావింప నా కొక్కటే
స్పృహఁగన్పట్టు ననన్యమైన హృదయోద్వేగంబు తత్ప్రాప్తి ని
స్పృహనో! భక్తినొ! వైరవృత్తినొ! మఱింకెద్దానినోయైన నే
మి? హృషీకేశ! సమస్తభావవిపులోర్మిడోలితా! మాధవా! 48

మ॥ పులుగుత్తేయకలస్వనంబులకు నంభోరాశిసంభూత సం
కులకోలాహలనిస్వనంబుల కనుంగుంబిడ్డల న్దోఁచు ని
ర్మలినావ్యక్తకళాకలాపములకు న్మందానిలప్రాప్తకో
మలరావంబుల కన్యము ల్సుఖసమాంశ ల్నిండునే? మాధవా! 49

మ॥ కలహంసేంద్రియసౌఖ్య మీఁగలుగు నీకమ్రత్వసంపూర్ణస్పృ
ష్టుల నానందముఁగూర్చు నాయవయవస్తోమంబు లున్నప్డై త
త్కళఁగైకో కదినశ్యమంచుఁ దెలియంగారాని దేనెంతునే?
కలదే? మబ్బులనమ్మి రూపముఁ గడంకన్బాడ్చుట? ల్మాధవా! 50

శా। నాప్రాణానకు నీప్రపంచము మహానందంబు నీఁజాలు స
త్యప్రేమాఢ్యముగాఁ జెలంగెడి తదీయాణుస్వరూపంబుల
న్నిప్రౌఢత్వము నీమనోజ్ఞగతియు న్నీరూపు బింబింప మా
యాప్రాప్తంబని యీసడించు టెటులయ్యా! శ్యామలా! మాధవా!

ఉ॥ ఒక్కటఁగాకయున్న మఱియొక్కటనైనను నీవుమెచ్చు స
మ్యక్కృతి సల్ప హస్తముఖరావయవంబు లెసంగునప్డికా
కక్కట! 'సర్వమిథ్య' పథమాని గతించినవెన్క యాతనం
జిక్కిన నౌనె? యిప్డె కృషిఁజేసెద భక్తిఁ ద్రిమూర్తి! మాధవా!52

చ॥ కరములు సాధుసోదరనికాయసుఖాస్పదకార్యసాధనో
త్కరములుగాక కేవలభవద్భజనాంగకతాళఘట్టనా
చరణపరంబులేయయిన సాకృతి సృష్టినెసంగు నీపదాం
బురుహముపూర్ణపూజఁ గనఁబోలునె? మంజులపాద! మాధవా!53

చ॥ చరణము లార్తపాంథజనసద్మతలాభిగతి న్జరింప కు
ర్వర భజనాంగనాట్యముఖరంబులఁ జిందులఁద్రొక్క సాకృతి
న్ధర నిరవొందు నీగురుపదంబును బూర్తిగఁ బూజసేయు తు
ష్టి రహిఁజనించునే? లలితసింధుసముద్భవపాద! మాధవా! 54

ఉ॥ నాస విరోధిషట్కపవనప్రతతి న్నసిపట్టి యజ్ఞతాం
హేలాసునిబద్ధమూఢజన మోహపరిచ్యుతిఁ గూర్పఁ గూటకే
కాసునుగాని వాసనలకై భజనక్షితి ధూపదీప వి
న్యాసమొనర్ప సారమతినబ్బునె పూర్ణఫలంబు మాధవా! 55

ఉ॥ కగ్గవ దుర్విలాసములఁగాంచి భ్రమించి విపత్పయోనిధి
న్మగ్నెడువారిపైఁ బలిపి ముప్పెడలించర హేలాక్తిఁ దేటమా
త్తెన్నునఁజెప్పకే భజనదిక్పటబద్ధత్వదీయరూపముం
గన్గొనుచుండ నీకొలు వఖండితపావనియానె? మాధవా! 56

ఉ॥ శ్రోత్రియము లర్ధదేహగుణశోభఁ జెలంగనివారి మూలుగే
మాత్రమెసంగిన న్వని శ్రమంబని త్రొల్గక తద్వ్యముక్తికై
సూత్రముఁజూడకే భజనఁ జొప్పడునాదము లానుచున్న స
త్పాత్రత నిండె? మోక్షవరవర్ధనియేపథిఁ జేర! మాధవా! 57

ఉ॥ యోజనము ల్త్వదంగలలితోజ్జ్వల. లక్షణఁ బ్రాతినిధ్యత
న్రాజిలు సృష్టిభేదముల రక్షణపై వెలయించి సృష్టి క
వ్యాజతఁ దోఁచునీదుసకలాంగకపూజ నొనర్పఁబోక నీ
రాజనము న్ప్రసాదమును రాఁ దమకించుచు భక్తమండలి
న్దేజునఁ గూరుచుండఁ గలదే చిరసౌఖ్యమునాఁట? మాధవా! 58

చ॥ దోసగులఁదోలుసూత్రమును దోడులతో వచియింప కెప్పుడు
న్రసన సురాగభక్తి పరిరంభితగీతముఁబాడ సత్సుధా
రసకరకాయితంబయి ధరన్దగు నీచరణాంబుజంబు మే
ల్పసగలవృష్టి నిచ్చునె తపస్వినియై చనుగాఁక మాధవా! 59

మ॥ భవదిచ్ఛాలవజాతపాలితదయాంభఃపూర మాపూర్తి ను
త్సవకృద్భవ్యతరామృతద్రవ మహాసారంబుగా సర్వభూ
త విలాసంబుల సృష్టిపైవెలసి యత్యంతోరుసౌఖ్యంబిడ
న్లవమాత్రంబును లేమియుండునె మహానందస్థితి న్మాధవా! 60

శా॥ ఆపాదంబు దయారసంబునగు నీయం దూరుదాక్షిణ్య స
త్కూపారంబు సమస్తలోకములపైఁ గుల్కన్నదె లావర్ధమై
త్రోపాడ న్నమియింపరాని యఘము ల్దోషంబులుం గల్గునే
శాపంబు ల్వడిడిందవే నిగమసంచారీ! హరీ! మాధవా! 61

మ॥ కనకాంగీన రుచీవిశేషములు సంగ్రాప్త నీలాంబుదా
యనతేజంబును జంద్రసూర్యకృత నేత్రాలోకము ల్వక్షమం
దున శ్రీవత్సకళాకలాపములు నెంతోదీప్తి లోకంబులం
దు నవశ్రీయుతరత్నకాంతులను సంతోషంబిడు న్మాధవా! 62

ఉ॥ రాగములన్నియు న్సురుచిరంబులు లక్షలుఁగోట్లు దేవభూ
రాగవిశేషకల్పిత నిరంజనరంజకము ల్సుధార సో
ద్యోగకళాన్వితంబు లెలతోషకము ల్వచియింపనౌనె? యా
యీగతి మేళకట్టులవచించితి నాకుతి తీఱ మాధవా! 63

ఉ॥ ప్రస్తరితస్వరప్రచయభాసితనారదగానరీతి యో
శస్తగభీరరాగబహుచాలితతుంబురమూర్ఛనాళియో
నిస్తులితస్వభావపరిణీతశుభోభయసాహితీకళా
ప్రస్తుతియో! తృణంబిదికృపన్గొను మేరువుగాఁగ మాధవా! 64

తప్పొప్పుల పట్టీ.

పేజి.	పంక్తి	తప్పు.	ఒప్పు
6	7	నాఁడెదవాఁకే	నాఁడెదాఁకటే
	14	సంస్కృతీ	సంస్కృతిన్
7	25	ఱెండ	రెండ
9	25	మున్నగునె	మేలయగు
10	21	ఉవిదాం	యువతీ
	26	గాఁధే	కోల్వే
11	1	తేనియు	తేనిను
12	7	తోఁటి	తోఁడి
	8	తరయ	తరము
	19	ణముజి	ణమునన్
15	8	యశశ్వ	యశస్వి
17	19	స్వంత	స్వచ్ఛ
18	18	సుషిమా	సుషమా
19	23	ప్రళ	విల
	25	కఱఁగు	కరఁగు
20	16	తీఱే	తీరే
21	17	జక్కుఱ	జక్కుర
23	8	కోరకు	కోఱకు
25	1	ట్టులగాక	ట్టులుగాక
	18	రానూ	రానున్

పేజి.	పంక్తి	తప్పు.	ఒప్పు
28	11	హ్రాణ్ముఖో	హ్రాన్ముఖో
29	22	త్రరి	త్రటి
30	16	వేరే	వేఱే
31	3	గ్రారు	గాఱు
	17	ఆకసముఁ	ఆకసమునఁ
33	3	న్యాస	న్వ్యాస
42	5	గారా	గరా
	20	నటులఁ	నటులే
44	15	ప్రాగో	పాగో
52	19	ట్రో	ల్రో
54	26	డయిన	డయినఁ
55	6	సృష్టి	యానీ
	25	ఇవసంఛాదన	ఇనముల్క ప్పటు
56	4	లోర్క్మిడోలి	లోర్క్మిత్రాళి
57	12	యేపధి	యశాకళ
58	7	తెల	లతి